జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 279 విశాఖపట్నం | మంగళవారం 06 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## నేడు జగన్ పోలవరం పర్యటన..



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పోలవరం పర్యటనకు వెళ్లనున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం 10.15 గంటలకు పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారు. పోలవరం ప్రాజెక్టు లోయర్, అప్పుడర్ కాఫర్ డ్యామ్‌లను జగన్ పరిశీలించనున్నారు. అలాగే స్పిల్ వే, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ ప్రాంతాలను జగన్ సందర్శించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు వద్ద జలవనరులశాఖ అధికారులు, ఇంజినీర్లతో సీఎం జగన్ సమావేశం కానున్నారు.

## ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన లేదు.. మంత్రి పెద్దిరెడ్డి




ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన వైసీపీకి లేదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిర్వహించిన వైకాపా సభలో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో ముందస్తు ఎన్నికలపై ఊహాగానాలు వస్తున్న వేళ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందిస్తూ.. ముందస్తుకు వెళ్లే ఆలోచన వైకాపాకు లేదని చెప్పారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి వస్తాయన్నారు. వైకాపా బలంగా ఉందని.. తమకు వేరే పార్టీలతో పొత్తు అవసరం లేదని పెద్దిరెడ్డి చెప్పారు. తెదేపా అధినేత చంద్రబాబు వేరే పార్టీలపై ఆధారపడుతున్నారని.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ గురించి తానేమీ మాట్లాడనని వ్యాఖ్యానించారు.

## నిరసనల నుంచి వెనక్కి తగ్గలేదు..

### న్యాయం జరిగే వరకూ పోరాడతాం : రెజ్లర్లు




న్యూఢిల్లీ : లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డబ్ల్యూఎఫ్‌ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన రెజ్లర్లు తాము నిరసనల నుంచి వెనుతిరగలేదని స్పష్టం చేశారు. రెజ్లర్లు నిరసనలను విరమించారనే వార్తలు అవాస్తవమని, తాము రాజీపడలేదని, వెనక్కి తగ్గలేదని రెజ్లర్ సత్యవ్రత్ కదియన్ పేర్కొన్నారు.నిరసనలను నిర్వీర్యం చేసేందుకు తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ప్రముఖ రెజ్లర్ సాక్షి మాలిక్ భర్త కదియన్ అన్నారు. తాము నిరసనల నుంచి వెనక్కిమళ్లలేదని, తామంతా న్యాయం కోసం ఐక్యంగా పోరాడుతున్నామని తేల్చిచెప్పారు. తమను బలహీనపరిచేందుకు అసత్యాలను ప్రచారం చేస్తున్నారని స్టార్ రెజ్లర్ మండిపడ్డారు. ఢిల్లీ పోలీసుల తీరును దేశం యావత్తూ తప్పుపడుతోందని అన్నారు. రెజ్లర్లు వెనక్కితగ్గలేదని, తాము ఉద్యమం విరమించామనే ప్రచారం వదంతేనని అంతకుముందు భజరంగ్ పునియా ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఇక రెజ్లర్లు ఆందోళన విరమించారని ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని మరో రెజ్లర్ వినేష్ పొఘట్ ట్వీట్ చేశారు.

# గుట్టలుగా.. గుర్తుపట్టని విధంగా...

# మార్చురీల వద్దే భారీగా మృతదేహాలు



భువనేశ్వర్ : ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం దుర్ఘటనలో మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. మార్చురీల వద్దే భారీ సంఖ్యలో మృతదేహాలు కనిపించాయి. ఈ ప్రమాదంలో మతి చెందినవారి కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం శోకసంద్రాన్ని తలపిస్తున్నది. రైలు ప్రమాద తీవ్రతకు అనేక మృతదేహాలు ఛిద్రమైన స్థితిలో గుర్తుపట్టలేనివిగా మారాయి. దీంతో మార్చురీల వద్ద భారీగా పేరుకుపోయిన మృతదేహాలను భద్రపరచడం ఒడిశా అధికార యంత్రాంగానికి పెను సవాల్‌గా తయారైంది.

గుర్తు తెలియని మృతదేహాలే భారీ సంఖ్యలో ఉండటంతో అధికారులు బాలేశ్వర్ నుంచి భువనేశ్వర్‌కు 187 మృతదేహాలను తరలించారు. అయితే, వీటిని భద్రపరిచేందుకు శవాగారాల్లో స్థలం లేకపోవడంతో సమస్యగా మారింది. దీంతో మృతుల బంధువులు గుర్తించేలా తగిన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు 110 మృతదేహాలు తరలించగా.. మిగతా వాటిని కాపిటల్ ఆస్పత్రి, అమ్రి ఆస్పత్రి, సమ్ ఆస్పత్రి సహా పలు ప్రయివేటు ఆస్పత్రులలో భద్రపరిచారు. అయితే, ఎయిమ్స్‌లో గరిష్ఠంగా 40 మృతదేహాలను మాత్రమే ఉంచేందుకు సౌలభ్యం ఉన్నందున ఇంత భారీ సంఖ్యలో వచ్చిన శవాలను భద్రపరిచడం అత్యంత సవాల్ అని అక్కడి అధికారి ఒకరు తెలిపారు. మృతదేహాలను వారి కుటుంబ సభ్యులు, బంధువులు గుర్తించే వరకు భద్రపరిచేందుకు శవపేటికలు, ఐస్, ఫార్మాలిన్ రసాయనాలను సేకరిస్తున్నారు.

**ఆయా వెబ్‌సైట్‌లలో మృతుల ఫొటోలు, వివరాలు : ఒడిశా సీఎస్**

మృతదేహాలను బంధువులు, కుటుంబ సభ్యులు గుర్తించేందుకు సులభంగా ఉండేలా మృతుల వివరాలు, ఫొటోలను ఆయా వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచుతామని ఒడిశా సీఎస్ ప్రదీప్ జెనా తెలిపారు. ఫొటోలు చూడటానికి ఇబ్బందికరమైన రీతిలో ఉన్నప్పటికీ ప్రమాదం తీవ్రత, ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాటిని గుర్తించడం కోసమే పోస్ట్ చేస్తున్నామన్నారు.

అయితే, ఒడిశా స్పెషల్ రిలీఫ్ కమిషనర్ రాతపూర్వక అనుమతి లేకుండా ఎవరూ ఈ ఫొటోలను ప్రచురించడానికి వీల్లేదని ఉన్నతాధికారులు చెప్పారు. భువనేశ్వర్‌లోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని సంప్రదించి మతదేహాల సమాచారం పొందొచ్చని సూచించారు.

## రెండు రోజుల్లో కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు..!



ఆగ్నేయ అరేబియా సముద్రం మీదుగా అల్పపీడనం ఏర్పడింది. ఇది రాబోయే రెండు రోజుల్లో మరింత బలపడనున్నది. నైరుతి రుతుపవనాలను ప్రభావితం చేయనుందని భారత వాతావరణ శాఖ సోమవారం తెలిపింది. అయితే, కేరళను రుతుపవనాలు రెండు రోజుల్లో కేరళను తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. దక్షిణ అరేబియా సముద్రం మీదుగా 2.1 కిలోమీటర్ల వరకు పశ్చిమ గాలులు వీస్తాయని శాఖ పేర్కొంది. సైక్లోనిక్ సర్క్యులేషన్ కారణంగా మేఘాలు కలిసి ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉంటాయని, దీని ప్రభావంతో నైరుతి రుతుపవనాలు కేరళ తీరం వైపు వెళ్లే అవకాశాలపై ప్రభావం పడనున్నదని పేర్కొంది.ఇంతకు ముందు జూన్ 4న కేరళను రుతుపవనాలు తాకే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. సాధారణంగా రుతుపవనాలు ఏటా జూన్ 1న కేరళలోకి ప్రవేశిస్తాయి. గతేడాది మే 29 కేరళను తాకకగా.. 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న, 2019లో జూన్ 8, 2018లో మే 29న నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. ఎల్‌నినో కారణంగా నైరుతి రుతుపవనాల సమయంలో భారత్‌లో సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ఇంతకు ముందు తెలిపింది. తూర్పు, ఈశాన్య, మధ్య, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని. నైరుతి రుతుపవనాలు భారత వ్యవసాయ రంగానికి కీలకం. సాగు విస్తీర్ణంలో 52శాతం వాటిపై ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో విద్యుత్ ఉత్పత్తితో పాటు తాగునీటికి సైతం రుతుపవనాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఉన్నది.

## వెనక అద్దం చూస్తూ భారతదేశం అనే కారును నడుపుతున్న మోదీ: రాహుల్‌గాంధీ



ప్రధాని మోదీ వెనక అద్దం చూసస్తూ భారతదేశం అనే కారును నడుపుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. అద్దంలో చూసి కారు నడుపుతూ ప్రమాదం ఎందుకు జరిగిందని అడిగే పరిస్థితుల్లో ప్రధాని మోదీ, బీజేపీ ఉన్నాయన్నారు. బీజేపీ ఎప్పుడూ గతం గురించి మాత్రమే మాట్లాడుతుందని, భవిష్యత్తు గురించి ఆలోచించదని చెప్పారు. భవిష్యత్ గురించే ఆలోచించే సామర్థ్యం బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు లేవని ఎద్దేవా చేశారు. ద్వేషాన్ని ద్వేషంతో తెంచలేమని, ప్రేమతో మాత్రమే నివారించగలమని చెప్పారు. అమెరికా పర్యటలో ఉన్న రాహుల్ గాంధీ.. న్యూయార్క్‌లోని జవిట్స్ సెంటర్‌లో భారత సంతతి ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడిశా మూడు రైళ్ల ప్రమాద మృతులకు ఒక నిమిషం పాటు మౌనం పాటించారు.రైలు ప్రమాదం ఎందుకు జరిగిందంటే కాంగ్రెస్ 50 ఏండ్ల క్రితం నిర్మించిందని అంటారు. పుస్తకాల నుంచి పీరియాడిక్ టేబుల్, పరిణామ సిద్ధాంతం ఎందుకు తొలగించారంటే కాంగ్రెస్ 60 ఏండ్ల క్రితం పెట్టింది కాబట్టి అంటారని రాహుల్ విమర్శించారు. వారు స్పందించే తీరు గతాన్ని చూడమని చెబుతుందని, ప్రధాని, మంత్రుల మాటలు వింటే వారు భవిష్యత్ గురించి మాట్లాడంలేదని మీరు గుర్తించొచ్చని చెప్పారు. వారు గతం గురించే మాట్లాడుతారని, గతానికి సంబంధించి ఒకరిని నిందిస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైలు ప్రమాదం జరిగితే బ్రిటిష్ వారివల్లే ఇది జరిగిందని తామెప్పుడూ చెప్పలేదన్నారు. ఇది నా బాధ్యత కాబట్టి నేను రాజీనామా చేస్తానని కాంగ్రెస్ మంత్రి చెప్పినట్లు తనకు గుర్తుందని తెలిపారు. ఇప్పుడు ఇదే మన దేశంలో ఉన్న సమస్య అని వెల్లడించారు.కాంగ్రెస్ బీజేపీ మధ్య పోరును గురించి మాట్లాడుతూ.. ఇది మహాత్మా గాంధీ, నాథురాం గాడ్సేల మధ్య పోరాటమని చెప్పారు.




జై భీమ్

మీరెంతో మీకంత - మేమెంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన

ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...

అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన

రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా

విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల

తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న

1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com

వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?

శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs

నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే | జై భీమ్ | జై బహుజన్ | జై భారత్

# పర్యావరణం మానవ మనుగడకు జీవనాడి: కలెక్టర్ పి. ప్రశాంతి



మొగల్తూరు, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :పర్యావరణం మానవ మనుగడకు జీవనాడి అని పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పేరుపాలెం బీచ్ ప్రాంతాన్ని పరిశుభ్రం చేసేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వి ప్రశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పేరుపాలెం బీచ్ ఒడ్డున పర్యావరణంపై తయారుచేసిన సందేశాత్మక సైతక శిల్పాన్ని కలెక్టర్ తిలకించారు. అనంతరం పర్యావరణానికి హాని కలిగించే చర్యలను చేయబోమని, పర్యావరణ సమతల్యతను కాపాడేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానిక ప్రజల సహకారంతో లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ అనే ఒక క్యాంపెయిన్ ను ప్రారంభించి పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిన్తున్నామని అన్నారు. పర్యావరణ సమతుల్యతను పెంపొందించి, పరిరక్షించుకోవడం ఈ భూమి మీద నివసిస్తున్న ప్రతి మానవుని బాధ్యతని ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, విద్యుత్ వినియోగం బదులుగా సోలార్ పవరును ఉపయోగించుకోవడం, పెట్రోల్ వినియోగాన్ని తగ్గించుకోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించడం, వృధా చేయకుండా అవసరాల మేరకు విద్యుత్తును వినియోగించడం వంటి తదితర అంశాలపై ప్రజలు దృష్టి సారించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవన విధానాలను మార్చుకొని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఉపయోగించిన ప్లాస్టిక్కును సక్రమంగా డిస్పోస్ చేయాలని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. పీల్చే గాలి, త్రాగే నీరు, పండించే పంట భూమి కలుషితమైతే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండదని మన భూమిని మనం కాపాడుకోకపోతే భూమి పైన నివసిస్తున్న ప్రతి జీవరాశిపైన వీటి ప్రభావం పడుతుందని ముఖ్యంగా మానవులే బాధింపబడతారని ఆమె వివరించారు. జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు భూమిని కాలుష్యం నుంచి కాపాడుకునేందుకు, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని కాలుష్యాన్ని తగ్గించుకోవాలిసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణాన్ని రక్షించుకొని భూమి మీద ఉన్న సకల జీవులను కాలుష్య కోరల నుంచి కాపాడుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ మాట్లాడుతూ సముద్ర తీరాన్ని సందర్శించినప్పుడు తీరం వెంబడి ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు కనిపించేవని వాటిని తొలగించి తీర ప్రాంతాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దాలని సంకల్పించడం జరిగిందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి



నూజివీడు, మే 05, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నూజివీడు పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. నూజివీడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి చారిత్రాత్మక చిహ్నమైన గుర్రం గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. "ప్లాస్టిక్ నిషేధం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం-పచ్చని ప్రకృతిని ఆహ్వానిద్దాం"వంటి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించేందుకు కంకణబద్ధులై ముందడుగు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించటం పౌరులుగా బాధ్యతను గుర్తించాలన్నారు. అందులో భాగంగానే గుర్రం గేటు వద్ద మొక్కలను నాటి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ కందుల సత్యనారాయణ పర్యావరణ పరిరక్షణ ర్యాలీలో పాల్గొన్న వారందరికీ పైడి అప్పారావు మర్చంట్ హాల్ నందు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, త్రివిధ విద్యాసంస్థల అధినేత సబ్బినేని శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, సచివాలయ శానిటరీ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండిఓ కార్యాలయ ఆవరణలో పర్యావరణ దినోత్సవం



నూజివీడు, మే 05, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణములో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. "ప్లాస్టిక్ నిషేధిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఎంపిడిఓ లియాకత్ అలీ ఖాన్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, పరిరక్షించి ముందు తరాలకు అందించవలసిన బాధ్యతను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హరి గోపాల్ మాట్లాడుతూ పర్యావరణానికి, భూగర్భ జలానికి అత్యంత హానికారకంగా తయారైన క్యాట్ ఫిష్ ను ప్రభుత్వం అధికారికంగా ఏనాడో నిషేధించింది అని చెప్పారు. అయినా కూడా దొంగచాటుగా క్యాట్ ఫిష్ ను దొరకపుచ్చుకొని తినే ప్రయత్నం అందరం చేయబట్టే వాటి ధరలు పెరిగాయి, వాటి వలన పర్యావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని నిజాన్ని గుర్తించి, వాటి జోలికి వెళ్లవద్దని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యే రీతిగా శ్రద్ధ శక్తులతో ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు, ఏపిఎం రాజశేఖర్, ఏపీవో సోమేశ్వరి, ఏవో బేబీ, సీనియర్ అసిస్టెంట్ సుష్మా, కె స్వప్న, అటవీ శాఖ, ఎండిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరువాక నిర్వహించలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం



నరసాపురం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :తొలకరి తర్వాత వచ్చే ఏరువాక పూర్ణిమ అంటే రైతులకు పండుగలాంటిదని పాడిపంటలు వృద్ధి చెందాలని ఆశిస్తూ ప్రతి రైతు పంట పొలాలకు, వ్యవసాయ పనిముట్లకు పూజలు చేసి పండుగ జరుపుకునే ఏరువాక పూర్ణిమ రోజును నిర్వహించలేని దౌర్భాగ్య పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు విమర్శించారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రైతులకు సాగునీరు అందించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పంట కాలువలలో మురుగు, చెత్త పేరుకుపోయిందని దీనిపై నేటి వరకు ఏవిధమైన చర్యలు చేపట్టకుండా కాలువలకు నీరు వదిలినా పంట పొలాలకు నీరు అందని పరిస్థితి నెలకొందని దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కాలువలలోని మురుగు, చెత్తను తొలగించి శుభ్రపరచాలని ఆయన డిమాండ్ చేశారు. కాలువలలోని చెత్త, మురుగును తొలగించకపోవడంతో శివారు ప్రాంతాలలోని పంట పొలాలకు నీరు అందక పంటలు పండని పరిస్థితి నెలకొందని వరదల సమయంలో లాకుల వద్ద ఉన్న గేట్లకు మరమ్మత్తులు చేయకపోవడం వలన గృహాలు, పంట భూములు పూర్తిగా నీట మునిగి రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని వర్షాకాలం దగ్గర పడినా ఇప్పటివరకు లాకులకు గేట్లు బిగించలేదని దీనిపై ఎన్నిసార్లు చెప్పినా ఈప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షంలా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పొన్నాల నాగబాబు, కొల్లు పెద్దిరాజు, అందే రామకృష్ణ, సంకు భాస్కర నాయుడు, షేక్ హుస్సేన్, గునిశెట్టి సత్యనారాయణ, మూస్కాడి రవి, మల్లాడి మూర్తి, బస్వాని నాగమణి, మేకా మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులో నే ఫిర్యాది దారుల సమస్యలను పరిష్కరించాలి

**పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి.**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన లిజగన్నన్నకు చెబుదాంలి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 55 ఫిర్యాదులు అందాయి.నరసరావుపేట పట్టణానికి చెందిన ఒక వ్యక్తి తన వద్ద నుండి మరొక వ్యక్తి 70 వేల రూపాయలు 2018 వ సంవత్సరంలో అప్పుగా తీసుకొని ఇవ్వకుండా నోటు కాల పరిమితి అయిపోయే వరకు మభ్యపెట్టి ఇప్పుడు ఇవ్వను అని తిట్టి బెదిరిస్తున్నాడని, మా డబ్బులు మాకు ఇప్పించాలని స్పందన కార్యక్రమంలో ఎస్పీ కి ఫిర్యాదు. ఫిర్యాది కి చదువు లేకపోవడం వలన ఫిర్యాది అన్న ఫిర్యాది కి ఉన్న నివాస ఇల్లును ఆమె తదనంతరం అతని కొడుకు కి చెందే విధంగా ఫిర్యాది ని మోసం చేసి సంతకం చేయించుకుని ఇంటిలో నుండి బయటకు గెంటి వేశారని న్యాయం చేసి నా ఇల్లు నాకు ఇప్పించాలని స్పందన కార్యక్రమంలో ఎస్పీ గారికి ఫిర్యాదు చేసిన వైకుంతపురం గ్రామం అమరావతి మండలం కి చెందిన ఒక మహిళ. ఫిర్యాది పత్తి వ్యాపారం చేస్తూ ధర్మవరం గ్రామం దుర్గి మండలం కి చెందిన వ్యక్తికి 15 మంది రైతుల దగ్గర నుండి సుమారు 42 లక్షల విలువ కలిగిన 700 క్వింటాల పత్తిని అమ్మగా అతను డబ్బులు ఇవ్వకుండా డబ్బు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని అతనిని పిలిపించి డబ్బులు ఇప్పించమని కారంపూడి మండలం కారంపూడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పిర్యాదు.. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయసహకారాలు అందించారు. లిస్పందన కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు నరసరావుపేట పట్టణానికి చెందిన కాకుమాను శ్రీనివాసరావు (ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మరియు రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్) ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపిఎస్ , అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ మరియు ఇతర అధికారులు మరియు అన్నదాన కార్యక్రమము ఆర్గనైజర్స్ బచ్చు వెంకట సత్యనారాయణ స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ, , ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , డీఎస్పీలు కె.వి మహేష్ , బి. ఆదినారాయణ , పల్లపు రాజు , రవిచంద్ర , సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టార్ కృష్ణకి ఉత్తమ ప్రశంసా పత్రం తో సత్కరించిన తిరుపతి డీప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మనేజర్ భాస్కరరెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి 4.5.23వ తేదీన పౌర్ణమి సంధర్భంగా మంగళం డిపో నుండి అరుణాచలం కు ఎక్కువ బస్సులు ఆపరేట్ చేయడమే కాకుండా అరుణాచలం వెళ్ళే ప్రయాణీకులకు ఉత్తమ సేవలు అందించి నందుకు గాను, మంగళం డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న అంబేద్కర్ స్టార్ కృష్ణ కు ఈ రోజు అనగా 5.6.23వ తేదీన తిరుపతి డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీ భాస్కర్ రెడ్డి గారి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ప్రశంసా పత్రం రావడానికి అవకాశం కల్పించిన మంగళం డిపో మేనేజర్ శ్రీ జ్ఞాన భాస్కర్ గారికి, మరియు అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి నిర్మల గారికి ఈ సందర్భంగా స్టార్ కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి చేసి చూపిస్తున్నాం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. 12 లక్షల రూపాయలతో వానపల్లి విజయలక్ష్మి ఇంటి నుండి చెన్నూరి శివబ్రహ్మం ఇంటివరకు, నెల్లూరు సత్యనారాయణ ఇంటి నుండి శంక ప్రభాకర్ ఇంటి వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్ ను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం 16 లక్షల రూపాయలతో కొవ్వాడ పుంత మెయిన్ రోడ్డు వినాయక నగర్ నుండి ప్రసన్న సతీష్ ఇంటి వరకు నూతనంగా నిర్మాణం చేసిన సిసి రోడ్ ను, 12 లక్షల రూపాయలతో బైపాస్ రోడ్ టెలిఫోన్ కాలనీ వద్దనుండి కొండేపూడి త్రిమూర్తులు ఇంటి వరకు, బైపాస్ రోడ్ టెలిఫోన్ కాలనీ వద్ద నుండి సయ్యద్ ఆయుబ్ ఇంటి వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అభివృద్ధిని కాగితాలలో చూపించడం లేదని చేసి చూపిస్తున్నామని, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకు వారి సూచనల మేరకు అభివృద్ధిని చేస్తున్నామని లక్ష్యం మేరకు భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నారని ఈ సందర్భంగా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతనంగా పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడటం, జిల్లాకు భీమవరం కేంద్రంగా సాధించుకోవడం ప్రజల విజయమని ఈ సందర్భంగా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున, జిల్లా ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో నరసరావుపేట నియోజకవర్గం సమస్యల వలయంగా మారిపోయింది

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): వైసీపీ పాలనలో నరసరావుపేట నియోజకవర్గం సమస్యల వలయంగా మారిపోయిందని,ఎమ్మెల్యే పబ్లిసిటి తప్ప ప్రజా సమస్యలు పట్టవా? అని నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు నిలదీశారు.నరసరావుపేటలో సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలు సమస్యల పై జాయింట్ కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు.అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ ఆదేశాలు కింది స్దాయి అధికారులు పాటించటం లేదని అన్నారు.నరసరావుపేట పట్టణంలో శానిటేషన్ సరిగా లేదని,26 వ వార్డు రాజగృహకల్ప దగ్గర అక్రమ కట్టడాలు నిర్మాణం జరుగుతున్నా అధికారులు చర్యలు చేపట్టడం లేదన్నారు.లింగంగుంట్లలో పీర్ల మాన్యంలో వైసీపీ జిల్లా కార్యాలయం నిర్మించడం ప్రభుత్వ ఆదేశాలు ఉల్లఘించడమేనన్నారు.పీర్ల మాన్యం భూమిలో నిర్మాణానికి అధికారులు ఎలా అనుమతిలిచ్చారని నిలదీశారు?.దీని పై నిజనిర్ధారణక కమీటీ వేసి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ములకలూరులో వితంతు మహిళకు మూడేళ్ల నుంచి పింఛన్ రావటం లేదని అధికారులు తక్షణమే స్పందించి ఫించన్ మంజూరు చేయాలని కోరారు.అకాల వర్షాలకు నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతుల్ని ఆదుకోవాలని డా.చదలవాడ కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతిరాల బాలు,బాషా,బంగారం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జయప్రదం చేయండి




విశాఖపట్నం ప్రజా పాలన ప్రతినిధి :ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కోఆపరేషన్ మరియు ఫ్రెండ్షిప్ సంస్థ ప్రజలకు పిలుపునిచ్చింది. ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, అడవుల నరికివేత అరికట్టాలని, చెట్లను పెంచాలని కోరుతూ విశాఖ నగరంలోని జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద అవగాహన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇస్కాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, ప్రొఫెసర్ బాలమోహన్ దాస్, రామ ప్రభు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచాన్ని ప్లాస్టిక్ మహమ్మారి కమ్మేస్తోందని హెచ్చరించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడటం వలన పర్యావరణానికి ఏ విధంగా హాని జరుగుతుందో వివరించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడటం వలన రానున్న రోజుల్లో ప్రపంచం ఎదుర్కోబోతున్న సవాళ్లను తెలియజేశారు.

## పర్యావరణహితమే భావితరాలకు రక్ష




ముసునూరు, మే 05, ప్రజాపాలన ప్రతినిధి: పర్యావరణానికి మేలు చేసే పద్ధతులు మాత్రమే భావితరాలకు రక్షణ కవచంగా నిలుస్తుందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ముసునూరు మండల కోఆర్డినేటర్ జయశ్రీ బుడుపుల అన్నారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. మండల కేంద్రమైన ముసునూరు గ్రామంలో పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ వేగంగా కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కుటుంబాలకు ఉపాధి కల్పించే మార్గంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పూర్తిగా అవినీతి మేట పేరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సక్రమంగా మస్టర్లు వేయడం లేదని, క్షేత్రస్థాయిలో కూలి పనులు చేస్తున్న పేదలకు పూర్తిస్థాయి కూలీ అందించడం లేదని వాపోయారు. ఉపాధి హామీ కూలీల హక్కుల కోసం, వారి సౌకర్యాల కోసం అవిశ్రాంతంగా పోరాడుతామని స్పష్టం చేశారు. మండుటలలో సైతం జీవనాధారం కోసం కిలోమీటర్ల కొద్ది నడిచి పలుకు పారా చేతపట్టి కాయకష్టం చేస్తుంటే కనీసం దాహం తీర్చేందుకు చల్లని మంచినీరు, మజ్జిగ ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ఇటీవలి కాలంలో ముసునూరులో ఆకస్మిక తనిఖీకి విచ్చేసిన ఏలూరు జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి, వేసవి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం భేఖాతరు చేస్తూ వడదెబ్బ నుండి రక్షించేందుకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడం దారుణమని అన్నారు. ఈ మేరకు సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్లకు త్వరలోనే ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ డిమాండ్స్ ను ఇలా వివరించారు:ఈ కార్యక్రమంలో యూనియన్ బాపులపాడు మండల కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి జక్కుల, యూనియన్ లీడర్స్ ఎన్ భవాని, సీత, సత్యనారాయణ, గౌరీ, కిషోర్, వెంకటరమణ, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కాపాడడం మన అందరి బాధ్యత: పంచాయతీ ఈవో టెంకాల శ్రీనివాస్

గోకవరం ప్రజా పాలన జూన్ 5.మండల కేంద్రంలోని గోకవరం లో పర్యావరణ దినోత్సవ సందర్భంగా పకృతి పరిరక్షణ కాపాడి భావితరాలకు అందించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని గోకవరం పంచాయతీ కార్యదర్శి టెంకాల శ్రీనివాసరావు అన్నారు.సోమవారం పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానంగా ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగాఉ ద్యమించాలన్నారు.ప్లాస్టిక్ వినియోగం భారీగా పెరగడం వల్ల గాలి,నీరు,వాతావరణం కలుషితంఅవుతున్నదన్నారు.చివరకు మన నిత్యం తినే అన్ని రకాల ఆహార పదార్థాల్లోనూ ప్లాస్టిక్ అవశేషాలు ఉంటున్నాయని ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్పరిణామాలను తెలుసుకొని తోటివారికితెలియజేయాలన్నారు.భవిష్యత్తులో మాదకద్రవ్యాల నిరోధక సమాజం కోసం, వాతావరణంలో భూతాపాన్ని తగ్గించే విధంగా మొక్కలు నాటే కార్యక్రమం,రక్తదాన శిబిరాలు, వీటి కోసం ప్రజలలో చైతన్యం కలిగించే విధంగా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి అబ్రహం, గ్రామ వాలంటర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసక వాతావరణ సృష్టించడం సరికాదు... టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, జూన్ 05, ప్రజాపాలన : ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో, విధ్వంసక వాతావరణం సృష్టించడం సరికాదని, రాజకీయ లబ్ధి కోసం, కొందరు వైసీపీ నేతలు, కవ్వింపు చర్యలకు పాల్పడడం, హేయమైన చర్య అని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రశాంతంగా ఉన్న కొండేపి నియోజకవర్గంలో, రాజకీయ లబ్ధి కోసం, నిరాధారమైన ఆరోపణలు చేసన్తూ, కవ్వింపు చర్యలకు పాల్పడడాన్ని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిని వదిలి, ఎమ్మెల్యేని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీలో ఉన్న వ్యక్తి, చేతనైతే అవినీతిని నిరూపిం చాలే తప్ప, దాడులకు ఉసిగొల్పడం ఏమిటన్నారు. అధికార యంత్రాంగం అంతా మీ చేతుల్లోనే ఉంది కదా ...అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తం గా వైసిపి నేతలు, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నేతలపై, దాడులు చేసేందుకు పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. నిన్న నెల్లూరు లో... నేడు కొండేపిలో ఇలాంటి చర్యలకు వ్యూనుకోవడం...కుట్రలో భాగమేనన్నారు. కొందరు నేతలు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం, తమ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు, ఇంటి ముట్టడికి పిలుపునివ్వడాన్ని ప్రజల హర్షించరన్నారు. రాజకీయ లబ్ధి కోసం, అడ్డదారులలో కవ్వింపు చర్యలకు పాల్పడుతూ, దాడులు చేసేందుకు ప్రయత్నించడం, ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ఈ చర్యలను ప్రజలు హర్షించరని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కవ్వింపు చర్యలకు పాల్పడి, అభాసుపాలు కావొద్దని హితవు పలికారు. రాష్ట్రంలో అలజడులతో రాజకీయ లబ్ధి పొందాలని చూడడం అవివేకం అన్నారు. దళిత ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పై, పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. ఒక ఎమ్మెల్యే చొక్కా చినిగేలా వ్యవహరించడం, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అన్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిపై, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా, పోలీస్ యంత్రాం గం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కొండేపి శాసన సభ్యులు స్వామికి ఎమ్మెల్యే ఏలూరి సంఘీభావం తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ.. మన సంరక్షణ.. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, జూన్ 05, ప్రజాపాలన : కాలుష్యం, అనారోగ్య సమస్యల బారి నుండి, మనల్ని మనం సంరక్షించుకోవాలి అంటే, పర్యావరణా న్ని పరిరక్షించుకోవాల్సిందేనని,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీ పరిధిలోని, సచివాలయ ఆవరణలో,అధికారులతో కలిసి, చైర్మన్ రమణా రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, కేవలం మొక్కల పెంపకంతోనే కాలుష్య నివారణ సాధ్యపడుతుందన్నారు. ఇంటికి ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్క అన్నా పెంచాలని పిలుపునిచ్చారు.కాలుష్యం వలన పరోక్షంగా అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంద ని, మొక్కలను పెంచకపోవడం వల్ల కలిగే నష్టాలు,కాలుష్యం వలన భవిష్యత్ లో పొంచి వున్న ముప్పు, మొక్కల పెంపక ఆవశ్యకత తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో చైర్మన్ కావూరి రమణారెడ్డితో పాటు, సచివాలయ సెక్రెటరీ షేక్ గౌసియాబేగం, ఆర్ బి కే అధికారి ణి ఎమేలియా, ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్పి కవిత, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ



చీరాల, జూన్ 05, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం వారి సౌజన్యంతో, నిర్వ హించిన వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్లో, ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు గురిం చి, నిర్వహించిన పోటీలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం.సాల్మన్‌రాజు, ఎన్.జి.సి.జిల్లా కోఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు గుడ్డసంచులు వాడాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని, అలాగే పర్యావరణ పరిరక్షణకై, ప్రతి ఒక్కరూ మొ క్కలు నాటాలని పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి ఎస్.చంద్రా రెడ్డి, హెచ్ ఎం సాల్మన్ రాజు, ఎన్‌జిసి జిల్లా కోఆర్డినేటర్ పవని.భాను లతోపాటు, శివప్రసాద్, దేవేందర్ నాథ్, మురళీకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి.- పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు




వేటపాలెం, జూన్ 05, ప్రజాపాలన : పర్యావరణ పరిరక్ష ణపై, ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని, పట్ట భద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు.అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, వేటపాలెం గ్రామంలో పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, మొక్కల నాటే కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు చేపట్టారు.మొక్కలను నాటి, వాతావర ణ సమతుల్యతని కాపాడితే, ఉష్ణోగ్రత తగ్గుదలకు, సక్రమంగా వర్షాలు కురిసేందుకు, వ్యవసాయం అభివృద్ధి చెందుటకు దోహదపడుతుంద న్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, గుడ్డసంచులను వినియోగించడం శ్రేయస్కరం అన్నారు.ఇంధనవినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, రైతులు సేంద్రియఎరువులు, ప్రకృతిసేద్యముపై అవగాహన పెంపొందించుకొని,వ్యవసాయం చేస్తే, పర్యావరణానికి ఎంతో ఉపయోగకరమని, ప్రత్తి వెంకటసుబ్బారావు అన్నారు.అనంతరం అనంత క్యాష్ ప్రొడక్ట్స్ వారు తయారు చేయించిన గుడ్డ సంచులను పంపిణీ చేశారు.కార్యక్ర మంలో పట్టభద్రుల సంఘం కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, గుడుమూటి శేఖర్ బాబు,అశో క్, షేక్ ఖాదర్, వి.లక్ష్మణస్వామి, ప్రత్తి కృష్ణ సాయి రఘు మల్లికార్జున్, పెనుగొండ చరణ్, పూల శ్రీనివాసరావు, రావి మస్తాన్ రెడ్డి, కార్మికులు అక్కల మస్తాన మ్మ, సునీత, బక్కా సీతారావమ్మ, షేక్ గుల్జరా,మున్నీ, సిహెచ్ పద్మ, బొగ్గుల జ్యోతి, సుజాత, నాయుడు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మల్ల యోధుల ఉద్యమానికి సంఘీభావం



విశాఖపట్నం ప్రజా పాలన ప్రతినిధి : లైంగిక వేధింపులకు గురైన మహిళా మల్ల యోధుల ఉద్యమానికి సంఘీభావంగా విశాఖ నగరంలోని ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఎల్ఐసి భవనం వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం జరిగింది. బిజెపి ప్రభుత్వ హయాంలో మహిళలపై దాడులు జరగడం సిగ్గుచేటు అంటూ నినాదాలు చేశారు. మహిళా మల్ల యోధురాలు పై రేప్ కు ప్రయత్నించిన బ్రిజ్ భూషణ్ శరన్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో భారత్ బచావో మూమెంట్ ఉత్తరాంధ్ర వైస్ ప్రెసిడెంట్ గూడూరు సీతామహాలక్ష్మి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు లక్ష్మి, మహిళా చేతన్ నాయకురాలు పద్మ, దళిత సంఘాల నాయకుడు కొత్త పల్లి వెంకట రమణ, సీఐటీయూ నాయకుడు కుమార్, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. న్యాయం కోసం కుస్తీ వీరుకు ఎన్నో రోజుల నుండి పోరాటం చేస్తుంటే, బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఢిల్లీలోని మహిళా మల్లయోధుల పోరాటానికి తామంత మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధివిధానాలను తీవ్రంగా ఖండించారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

### స్థానిక ఎస్ వి ఏ డిగ్రీ కళాశాల యందు మొక్కలు నాటిన శ్రీకాళహస్తి ఎఫ్.ఆర్.ఓ

ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్థానిక ఎస్ వి ఏ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల యందు అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం మరియు విద్యార్థులకు పర్యావరణహిత జీవనశైలి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అటవీ క్షేత్ర అధికారి శ్రీ పి లోకేష్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుట ఒక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు, అంతేకాకుండా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను వాడకుండా అరికట్టాలని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచలకు బదులుగా గుడ్డ సంచల లాంటి వాడుకోవాలని సూచించారు మరియు విద్యార్థులు అందర్నీ ఉద్దేశించి మీరే కాకుండా మీ ఇంటి వారికి మరియు మీ తోటి వారికి కూడా పర్యావరణహిత జీవనశైలి గురించి తెలియజేయాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతతోనే భావితరాలు ఇతర జీవరాసులు మనుగడ సాధించగలవని లేనిచో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అందుకు ప్రధానంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. అటవీ శాఖ వారు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా తమ కళాశాల యందు మొక్కలు నాటి తమ విద్యార్థులకు పర్యావరణహిత జీవనశైలి గురించి అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అటవీ అధికారులు, కళాశాల అధ్యాపకులు వారి విలువైన సందేశాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప అటవిక్షేత్రాధికారి రామకృష్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మురళి, అధ్యాపకులు డాక్టర్ కే.నరసింహ వర్మ, డాక్టర్ ఆర్. చంద్రమౌళి, ఓ.పి ప్రసాద్, ఎం. తులసి, పరందామయ్య, ఫారెస్ట్ బీటు అధికారులు, స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 06, జూన్ 2023

# దేశానికి కామ్రేడ్స్ కావాలి

ఇది కేవలం మల్ల యోధల పోరాటం మాత్రమే కాదు. ప్రజాస్వామ్యానికి, ధనస్వామ్యానికి జరుగుతున్న పోరాటం. ఈ పోరాటానికి... స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ వారి ముందు రొమ్ము విరుచుకుని నిలబడిన కామ్రేడ్లు కావాలి. ఎన్.ఆర్.సి లాంటి కుట్ర పూరితమైన పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన కామ్రేడ్లు కావాలి. రైతు ఉద్యమంలో దేశ ప్రధాని మెడలు వంచిన కామ్రేడ్లు కావాలి. ఇటువంటి కామ్రేడ్స్ లేకుండా ప్రపంచంలో ఏ హక్కూ సాధించలేదు. అందుకే .. రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ, మహిళలను లైంగిక వస్తువుగా చూసే నీచులకు బుద్ధి చెప్పే వరకు...ఈ పోరాటం సాగాలి. "నీ హక్కు కోసం నువ్వు పోరాడాలి. దాన్ని నువ్వు ధైర్యంగా అడగాలి. దానికోసం ఏ కష్టాన్నైనా ఎదిరించాలి. దాన్ని సాధించడం కోసం నువ్వు చేసే ప్రయాణంలో నీకు తోడొచ్చే వాడే కామ్రేడ్!" అంటూ 'డియర్ కామ్రేడ్' సినిమాలో హీరో తాతయ్య వివరిస్తారు. ఈ సినిమాలో హీరోయిన్ ఒక క్రికెట్ క్రీడాకారిణి. క్రికెట్ బోర్డుకు చెందిన అధికారి తనను లైంగికంగా వేధిస్తున్నప్పుడు ప్రతిఘటించిన ఆమెను, ఆమె స్నేహితురాలిని అకాడమీ నుండి బయటకు వెళ్లేలా చేస్తాడు. తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్‌కు దూరమై, ఇంత చేసిన అతన్ని ఏమీ అనలేక, బయటకు తెలిస్తే తమ పరువు పోతుందనుకునే తల్లిదండ్రుల నీడన ఉన్న ఆమె డిప్రెషన్ లోకి వెళుతుంది. తనని అవమానించిన, మానసికంగా హింసించిన, తన భవిష్యత్తునే కాలదన్న చూసిన వాడి నిజస్వరూపం బయటపెట్టిన తర్వాతే ఆమె డిప్రెషన్ నుంచి నిజంగా బయటకు వస్తుంది. దీనికి తన వెంట ఉండి నిలబడినవాడే సినిమాలో హీరో, కామ్రేడ్. ఇలాంటి పోలిక ఉన్న కథే నేడు దేశ రాజధానిలో నిజ జీవితంలో జరుగుతున్నది. దేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని, అవార్డులను తెచ్చిన మహిళా రెజ్లర్లను...'భారత కుస్తీ సమాఖ్య' (డబ్ల్యు.ఎఫ్.ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎం.పి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నట్లు వారు ఆరోపణ చేశారు. వేధింపులు చేసిన వారిపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడం, దానికోసం నెలల తరబడి రోడ్లపై నిరసన తెలపాల్సి రావటం, స్వయంగా ప్రధానితో చెప్పినా పట్టించుకోకపోవడం, బాధితులను బెదిరింపులకు గురిచేయడం, సుప్రీంకోర్టు అక్షింతలు వేసిన తర్వాత గానీ నామమాత్రంగా కేసు నమోదు చేయడం, దీనిపై వేసిన కమిటీ పారదర్శకత లేని విచారణ జరిపి నిందితునికి క్లీన్ చిట్ ఇచ్చేయడం అన్నది మహిళల ప్రాథమిక హక్కులను కాలరాయడం కన్నా మించినదని ఇట్టే అర్థమైపోతుంది. అధికారంలో ఉన్న మహిళా రాజకీయ ప్రతినిధులు కళ్లకు గంతలు కట్టుకున్నట్లు నటించడం, కనీసం స్పందించకుండా పరుగులు తీయడం (కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి), క్రీడారంగం లోనే ఉన్న మహిళలు సైతం నిరసన తెలుపుతున్న వారిని తప్పు పట్టడం ఇంకా తుప్పు పట్టి ఉన్న వ్యవస్థను ప్రతిబింబింపజేస్తుంది.

నిర్భయ ఘోరం జరిగినప్పుడు ఆ సమయంలో ఆమె ఎందుకు బయటకు వెళ్లాలి అనీ, బన్వారీ దేవి (రాజస్థాన్) కేసులో ఎవరికో బాల్య వివాహం చేస్తుంటే ఆమెకేంటని, రెజ్లర్ల విషయంలో అసలు ఆడపిల్లలకు ఇలాంటి ఆటలు ఎందుకని మాట్లాడే వ్యవస్థను పాలకులు ఇంకా ఇంకా కొనసాగించాలనే ఈ రోజు పాలక పార్టీకి చెందిన ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తప్పు చేశాడని తెలిసి కూడా వెనకేసుకొస్తోంది. బన్వారీ దేవి కేసులో మొట్టమొదటిసారిగా...పని ప్రదేశంలో మహిళల భద్రత అనేది వారి ప్రాథమిక హక్కు అని పేర్కొంటూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఇచ్చింది. ఆర్టికల్ 14, 15, 19, 21 ప్రకారం లైంగికంగా వేధించడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అవుతుంది. కానీ రాజ్యాంగ హక్కు కాదు కదా కనీసం నైతిక విలువలు కానీ మానవీయ కోణం కూడా లేని దృశ్యాలు దేశంలో చోటు చేసుకుంటున్నాయి. కొందరు బలైన తర్వాతే చట్టాలు వచ్చాయి కానీ ఈ చట్టాల అమలు కోసం మరలా పోరాటం చేయవలసి వస్తున్నది. ఈ పోరాటంలో అనేకమంది తమ జీవితాలను పణంగా పెట్టాల్సి వస్తోంది. గుజరాత్ అల్లర్లలో బిల్కిస్ బానో కేసులో ఆమె సంవత్సరాల తరబడి పోరాడిన తర్వాత దోషులకు శిక్ష పడింది. అయితే ఆ తర్వాత సంస్కారవంతులనే సర్టిఫికెట్‌తో అంత ఘోరం చేసినవారు బయటకు రావడం...హారతులు ఇవ్వడం చూశాం. సినిమాలో చివరకు కథ సుఖాంతం అవుతుంది. కానీ నిజ జీవితములో ఇది నిజంగా సాధ్యమా? ఆ అధికారి వెనుక ఒక రాజకీయ పార్టీ ఉంటే? ఆ అధికారి వెనుక ధనస్వామ్యం ఉంటే? అధికారి వెనుక ఏకంగా అధికార పార్టీ అండదండ ఉంటే...బాధితురాలికీ, ఆమె కుటుంబానికీ పాట్లు తప్పవని ఉత్తరప్రదేశ్ లోని ఉన్నావో దారుణ అత్యాచార ఉదంతం తెలియచేస్తోంది. ఇటువంటి అనేక ఇబ్బందులను ఢిల్లీలో రెజ్లర్లు పడుతున్నారు. అయినా కానీ వారి పోరాట స్ఫూర్తి తగ్గలేదు. మే 28న ఒకపక్క పార్లమెంటు భవన ప్రారంభోత్సవం జరుగుతుంటే మరో పక్క పోలీస్ రాజ్యం యథేచ్ఛగా సాగిపోయింది. నూతన పార్లమెంటు భవనానికి మార్చ్‌గా వెళుతున్న రెజ్లర్లపై పోలీసులు పైశాచికంగా దాడి చేశారు. నడిరోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి పోలీస్ వాహనంలో ఎత్తిపడేశారు. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారు. సోషల్ మీడియాలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రెజ్లర్లకు వ్యతిరేకంగా బిజెపి/ఆర్ఎస్ఎస్ నెట్‌వర్క్ విష ప్రచారం సాగించింది. దీంతో తాము గెలిచిన పతాకాలను గంగలో కలిపేందుకు సిద్ధమయ్యారు రెజ్లర్లు. దేశవ్యాప్తంగా రైతు, వ్యావసాయ కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల మద్దతును రెజ్లర్లు కూడగట్టుకోవడంతో ఈ పోరాటం ప్రజా పోరాటంగా రూపాంతరం చెందింది. ఇది కేవలం మల్ల యోధల పోరాటం మాత్రమే కాదు. ప్రజాస్వామ్యానికి, ధనస్వామ్యానికి జరుగుతున్న పోరాటం. ఈ పోరాటానికి... స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ వారి ముందు రొమ్ము విరుచుకుని నిలబడిన కామ్రేడ్లు కావాలి. ఎన్.ఆర్.సి లాంటి కుట్ర పూరితమైన పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన కామ్రేడ్లు కావాలి. రైతు ఉద్యమంలో దేశ ప్రధాని మెడలు వంచిన కామ్రేడ్లు కావాలి. ఇటువంటి కామ్రేడ్స్ లేకుండా ప్రపంచంలో ఏ హక్కూ సాధించలేదు. అందుకే రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ, మహిళలను లైంగిక వస్తువుగా చూసే నీచులకు బుద్ధి చెప్పే వరకు ఈ పోరాటం సాగాలి.

# సుప్రీంకోర్ట్, హైకోర్టు తీర్పులను అనుసరించి ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లో రిజర్వేషన్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే..: సమతా సైనిక్ దళ్

షెడ్యూల్ కులాలు, తెగల ఉద్యోగస్తులకు నామమాత్రపు ప్రాతినిధ్యం లేకపోవటం వలన ప్రమోషన్లో రిజర్వేషన్స్ కల్పించాలని ప్రభుత్వాలు ఉత్తర్వులు ఇచ్చినాయి. వాటిని ఉద్దేశపూర్వకంగానే కోర్టులు నిరాకరించినాయి. అందువలన భారత రాజ్యాంగంలో అనేక పర్యాయాలు చట్ట సవరణలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. చివరకు దేశవ్యాప్తంగా షెడ్యూల్ కులాల, తెగల ఉద్యోగస్తులు అనేక పర్యాయాలు అవిశ్రాంతంగా అనేక కష్టాలకు, వ్యయ ప్రయాసలకుగురై, అనేక అవమానాలను ఎదుర్కొని, కోర్టులను ఆశ్రయించి వివిధ న్యాయస్థానాల్లో విజయం సాధించడం జరిగింది. గౌరవ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను అనుసరించి ప్రభుత్వాలు ఆ ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత 100కు 100% ప్రభుత్వాలదే. వివిధ శాఖలలోని జనరల్ కేటగిరి ఉద్యోగస్తులు నిరంతరం రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన ఉత్తర్వులను తృణీకరిస్తూ ఇప్పటికి కూడా ప్రమోషన్లో రిజర్వేషన్స్ ను అమలు చేయడం లేదు వారిపైన ప్రభుత్వమే సుమోటోగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టవలసిన అవసరత ఎంతైనా ఉంది.

1.భారత రాజ్యాంగం ఆర్టికల్ 16 (4.%ూా%) ప్రకారం చేసిన సవరణను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 5 తేదీ: 14-2-2003 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లోని ఎస్సీ ఎస్టీలకు పదోన్నతుల్లో తేదీ: 14-02-2003 నుండి రిజర్వేషన్ అమలు చేసినది. సదరు జీవో ప్రకారంగా అనేక ప్రభుత్వ విభాగాలలో ప్రమోషన్లో ఎస్సీ ఎస్టీలకు 15%,6% రిజర్వేషన్లు అమలుపరిచినారు.

2.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాన్సెక్వేన్షియల్ సీనియారిటీకి సంబంధించి కూడా జీవో నెంబర్: 26 ఇచ్చి ఉన్నది. కొందరు జనరల్ కేటగిరి ఉద్యోగులు క్యాచప్ రూల్ పాటించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు కేసు వేసి ఉన్నారు. కాన్సెక్వేన్షియల్ సీనియార్టీకి సంబంధించి ఎటువంటి రూలు గవర్నమెంట్ పాస్ అయినప్పుడు మాత్రమే వర్తిస్తుందని కోర్టు కొన్ని కేసుల్లో చెప్పి ఉన్నది. కానీ ఆంధ్రప్రదేశ్లోని కాన్సెక్వేన్షియల్ సీనియార్టీ జీవో నెంబర్ 26 ద్వారా ఇచ్చి ఉన్నారు కనుక కోర్టులో ఆ విషయం చెప్పకుండా దాచిపెట్టారు. ఈ సందర్భంగా హైకోర్టు సింగిల్ జడ్జి కాన్సెక్వేన్షియల్‌సీనియార్టీకి రూల్స్ లేనందువలన క్యాచప్ రూల్ ను అనుసరించాలని జడ్జిమెంట్ గౌరవనీయులైన శ్రీ జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు రిట్ పిటీషన్ నెం: 36273 ఆఫ్ 2017, తేదీ 19-2-2018లో ఇచ్చింది.

3.దీనిపైనా బాధిత ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు హైకోర్టులో అప్పీలు చేసి సదరు జీవో: 26 గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించిన డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి ఇచ్చిన కేచప్ రూల్ ఇంప్లిమెంటేషన్ ఆర్డర్ ను కొట్టు వేస్తూ 01-10-2018న ఉత్తర్వులు ఇచ్చినారు.

గౌరవనీయులైన హైకోర్టు డివిజన్ బెంచ్ %ఔూ.3చీశీ%36లోని గౌరవనీయ సింగిల్ జడ్జి %స్%: 19.02.2018 ఉత్తర్వులను పక్కన పెట్టి సాధారణ ఉత్తర్వులు %స్%:01.10.2018లో జారీ చేసిన %ఔూా.చీశీం%.566 మరియు 587/2018ని అనుమతించింది. భారత సుప్రీం కోర్టులో, సివిల్ అప్పీలేట్ అధికార పరిధి

స్పెషల్ లీవ్ పిటిషన్ (సివిల్) నం.30621 ఆఫ్ 2011, దానితోపాటు జర్నల్ సింగ్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంటేషన్ లో పాటించమని ఆదేశించినారు.

4.సదరు జడ్జిమెంట్ ను అనుసరించి గత మూడు సంవత్సరాల ముందు వరకు ప్రమోషన్లు సజావుగా ఇస్తూ ఉన్నారు. ఈ సందర్భంలో శ్రీ రమేష్ బాబు డిఈఓ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన 01-10-2018 జడ్జిమెంట్ను టిటిడి పాటించలేదని జర్నల్ సింగ్ కేసులోని మార్గదర్శకాలను పాటించడం లేదని తెలంగాణ హైకోర్టు నందు కంటెంప్ట్ ఆఫ్ కేసు వేసినారు.

5.ఈ కేసును సాకుగా చూపించి ప్రమోషన్లను నిలిపివేసినారు. కానీ జర్నల్ సింగ్ కేసు మార్గదర్శకాలు ప్రకారం ప్రభుత్వం ఉద్యోగాల్లో ఎస్సీ ఎస్టీల యొక్క ప్రాతినిధ్యం కేడర్ ను యూనిట్ గా తీసుకొని మాత్రమే లెక్కించాలి. కాని మొత్తం సర్వీసులు తీసుకోకూడదని నిబంధన విధించినారు. ఉదాహరణకు టీటీడీలో కూడా మొదటి నుంచి అదే పాటిస్తున్నారు. కాబట్టి కంటెంప్ట్ కు అవకాశం లేదు. కానీ హెచ్ఆర్ వింగ్ ఆవిధంగా కౌంటర్ వేయకుండా యాజమాన్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తమ సర్క్యులర్ 18-03- 2020లో ఎక్కడైనా ప్రామాణికంగా జీవోలు ప్రకారం ఎస్సీ ఎస్టీలకు ఎడిక్వసి మించిపోయిన కూడా తిరిగి ఆర్ఓఆర్ ప్రకారం ప్రమోషన్ ఇచ్చినట్టు ఫిర్యాదులు ఉంటే 01-09-2011తర్వాత ఇచ్చిన ప్రమోషన్లు పరిశీలించవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు.కానీ టీటీడీ నందు అన్ని ప్రమోషన్లు ఎడిక్వసి కచ్చితంగా పాటిస్తూ ఇచ్చి ఉన్నారు. ఎడిక్వసికి విరుద్ధంగా ఇచ్చినట్లు ఎటువంటి ఫిర్యాదులు లేవు. కానీ హెచ్ఆర్ వింగ్ సుబ్రహ్మణ్యం కేసును సాకుగా చూపించి ఏదైతే హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసిన క్యాచప్ రూల్ను తిరిగి ఇంప్లిమెంట్ చేస్తున్నది. యాజమాన్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్నది. ఆర్ఓఆర్ ఇన్ ప్రమోషన్స్ అనేది ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాలసీ. కానీ సదరు పాలసీకి ప్రభుత్వం ఎటువంటి సవరణలు చేయలేదు. కాబట్టి టిటిడి ఎటువంటి చర్యలు చర్యలు తీసుకోవడానికి హక్కు లేదు.

6.ఆర్ఓఆర్ ఇన్ ప్రమోషన్స్ అనేది గవర్నమెంట్ పాలసీ. టిటిడి మొదటి నుండి ఫాలో అవుతున్నది. హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన కేచప్ రూల్ జడ్జిమెంట్ డివిజన్ బెంచ్ కొట్టేసింది. జర్నల్ సింగ్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరించి టిటిడిలో కూడా క్యాడర్ను యూనిట్ గా తీసుకొని ఎడిక్వసీని లెక్కిస్తున్నారు. కాబట్టి రమేష్ డివైఇఒ కంటెంట్ కేసులో ఎటువంటి కోర్టు ధిక్కరణ లేదు. ఆ విధంగా టీటీడీ కౌంటర్ వేయాలి. ఏపీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సర్క్యులర్ కూడా 1-9-2011 నుండి ఇచ్చిన ప్రమోషన్స్ లో ఎడిక్వసీ రీచ్ అయిపోయినా కూడా రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లు సీనియారిటీ ప్రకారం కాకుండా ఆర్ఓఆర్ లో భర్తీ చేసినట్టు ఏదైనా ఫిర్యాదు ఉంటే అటువంటి వాటిని పరిశీలన చేయమన్నారు. కానీ టీటీడీ నందు ఎడిక్వసీ రీచ్ అయిన సందర్భంలో ఏవైనా రిజర్వుడ్ రోస్టర్ పాయింట్లు, సీనియార్టీ ప్రకారం కాకుండా ఆర్ఓఆర్ లో భర్తీ చేసినట్లు ఏవైనా ఫిర్యాదులు వుంటే అట్టి వాటిని పునఃపరిశీలన చేయనున్నారు. కానీ టీటీడీ నందు ఎడిక్వసీ వచ్చి రీచ్ అయిన సందర్భంలో ఏవైనా రిజర్వుడు రోస్టర్ పాయింట్లు ఉంటే వాటిని సీనియార్టీ ప్రకారమే భర్తీ చేస్తున్నారు. అటువంటి సందర్భంలో ఏ కేటగిరి ఎంప్లాయ్ అయినా సీనియార్టీ ప్రకారం పదోన్నతి పొందుతున్నారు. మరియు అటువంటి ఫిర్యాదులు కూడా ఇప్పుడు వరకు ఒక్కటి లేదు. కానీ హెచ్ఆర్ వింగ్ యజమాన్యాన్ని తప్పు పట్టిస్తూ హైకోర్టు డివిజన్ పెంచి కొట్టీ వేసిన కేచప్ రూల్ టీటీడీలో తిరిగి ఇంప్లిమెంట్స్ చేస్తున్నది. ఈ చర్యలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా ఎలిజిబుల్ ఎంప్లాయిస్ ప్రవోషన్లు ఇవ్వకుండా టీటీడీ యాజమాన్యాన్ని తప్పు దోవ పట్టిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ ప్రమోషన్స్ పాలసీకి విరుద్ధంగా టిటిడి నేరుగా ఎటువంటి చర్యలు తీసుకోజాలదు. కావున ఆపివేసిన ప్రమోషన్ వెంటనే ఇచ్చి యాజమాన్యాన్ని తప్పు పట్టించిన వారిని శాఖ పరంగా చర్యలు తీసుకోవాలి.

7.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర రవాణా శాఖలో కనీసం మెరిట్ కమ్ రోస్టర్ రిజిస్టర్ ను కూడా మెయింటైన్ చేయడం లేదు. కేవలం సీనియారిటీ ప్రాతిపదిక మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు. ఒక జనరల్ కేటగిరీకి సంబంధించిన వ్యక్తి ట్రిబ్యునల్ లో వేసిన కేసును ఆధారంగా చేసుకుని దీన్ని అమలు చేస్తున్నారు గాని, హైకోర్టు 2019లో లేటెస్ట్ గా ఇచ్చిన తీర్పును అనుసరించి ఏ ఒక్క డిపార్ట్మెంట్ కూడా నడుచుకోవడం లేదు. కోర్టు తీర్పును కూడా ఖాతరు చేయకుండా ఆధిపత్య కులాల వారు షెడ్యూల్ కులాల, తెగల రాజ్యాంగ హక్కులను నిరాకరిస్తుంటే ప్రభుత్వాలు ధృఢ నిర్ణయంతో వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఉండగా, మీనమేషాలు లెక్కిస్తూ జనరల్ కేటగిరి అభ్యర్థులకు ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. అదే ఇప్పుడు రాష్ట్రంలో మనువాద రాజ్యం చేస్తున్న దారుణమైన పాలన.

8.రాష్ట్రంలోని అన్ని డిపార్ట్మెంట్ల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులు ఏకతాటిపై బయటకు వచ్చి, సామాజిక పోరాటాలు చేయకుండా ఎస్సీ, ఎస్టీ హక్కులు పరిరక్షింపబడవు. బాధితులకు రాజ్యాంగ హక్కులు నిరాకరించబడుతుంటే చోద్యం చూస్తున్నట్టు మనకెందుకులే అనుకుంటే మన పూర్వీకులు రక్తతర్పణం చేసి ఇచ్చిన హక్కులను మనం ముందు తరాలకు అందజేయక పోవడం మహా పాపం అవుతుంది. ఈ తీరునుమన బిడ్డలు మనలను క్షమించరు.విద్యావంతులైన మనమే ఇంత నిర్లక్ష్యంగా మన హక్కుల పట్ల ప్రవర్తిస్తే ఇది అత్యంత సామాజిక ద్రోహపూరితమైన నేరము అవుతుంది. భవిష్యత్తులో మనందరం ఏకమై ఒక మహా ధర్నాకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంఘాలన్నీ ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.



బేతాళ సుదర్శనం
9491556706

## జల్ జంగిల్ జమీన్



ఒక సతత హరిత వాస్తవం
అరణ్య రోదన నుంచి
మొలకెత్తిన జీవనాధార ప్రశ్న
జల్ జంగిల్ జమీన్
మనుగడ కోసం మనిషి చేసే
ఆకుపచ్చ పోరాటం ఇది
మరివాళ్ళకేమో,
కలవరపెట్టే నిషేధిత ప్రశ్నగా అర్థమైంది
నేనేం చేయను!
చెప్పలేని అసహాయ స్థితిలో
అతను ప్రశ్నను అక్కడ పెట్టి,
దాని మీద ముద్దు పెట్టి వెళ్ళాడు
నేనేమో ప్రశ్నను వదిలేసి
ముద్దు మాత్రం తీసుకుందామని
అతని కోసం కాచుకు కూర్చున్నాను
అతను ఎంతకూ రాలేదు
నా నిరీక్షణ ముద్దును మరింత
ప్రియం చేసింది
ఏం చేయాలో తెలీక-
ప్రశ్న కోసం చేతులు చాచాను
ముద్దును అల్లుకున్న ప్రశ్న
ప్రశ్నను అణచివేస్తూ ముళ్ళపొదలు
చేతులు గాయాల మయమైనాయి
ఖడ్గ చాలనం చేసినట్లయింది
గాయాల నా చేతులు చూసి,
చేతుల్లో ప్రశ్నను చూసి,
అడవి కన్నీళ్ళు పెట్టింది
తర్వాత తెలిసింది-
ప్రశ్నను మోసిన వాళ్లంతా
కల్లోల రాజకీయ సందర్భంలో
అనంత దుఃఖంగా మారిపోయారని
అయినా సరే,
ప్రశ్నను హత్తుకుంటున్నాను

**మహెజబీన్**

## మలి సంధ్య



రాయకతప్పని వాక్యాలు రాసే సమయం
వచ్చింది
వాలక తప్పని పొద్దుల్ని ఆలింగనం
చేసుకొమ్మని ఆహ్వానమందింది.
శుక్లాలు మింగుతున్న చూపులు
గత కాలపు వసంతాలను వెతుకుతున్నవి!
నదిగీతంలా సాగిన దారి
మసకబారుతున్నది
నాటుకున్న స్వప్నాలు మొలకెత్తి
మహావృక్షాలయ్యాయి
అవి పుష్పిస్తే పోగేసుకున్న పరిమళాలిపుడు
జ్ఞాపకాలయ్యాయి
వాటి స్పర్శలకు రెక్కలొచ్చి
ఎటో వెళ్లిపోయాయి
మట్టి వొట్టిగా మిగిలిపోయింది.
ఒంటరిపాట పాడే దిగులుపిట్టను
సేదదీర్చాల్సిన
కొమ్మఊయల చివరంటా విరిగింది
చిట్టిసెలయేళ్ళను భుజాలపై మోసిన
కొండవాలు మెల్లగా ఒరుగుతున్నది
ఎండినగుండె దాహంతో
కొట్టుకులాడుతున్నది
వెన్నెళ్ళు పంచిన ఆకాశం
క్రమంగా చీకట్ల స్వాధీనంలోకి వెళ్లి
తప్పిపోయిన నక్షత్రాలను వెతుకుతున్నది!
విరుగుతున్న ముగింపువాక్యాన్నెత్తుకొని
లాలిపాడాల్సిన చేతులెక్కడో
తప్పిపోయాయి
పోగేసుకున్న పద'బంధాలు'
పొరుగింట్లో దాకున్నాయి
చలనం కోల్పోతున్న చేతివేళ్ళ మధ్య
జీవితకలాన్ని అతికష్టంపై ఇముడ్చుకొని
ఆఖరిసారిగా ఒక వాక్యం
రాసిందా సంధ్య
'(అ)పుత్రస్య గతిర్నాస్తి'!

**డి. నాగజ్యోతిశేఖర్**

## దళితుడిని మోసం చేసిన చల్లగుండ లక్ష్మయ్య సత్యవతి లను వెంటనే ఆఫ్ చేయాలి: ప్రజా సంఘాల డిమాండ్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 5 (ప్రజా పాలన ప్రతినిధి)దళితుడిని మోసం చేసిన చలాగుండ్ల లక్ష్మయ్య, సత్యవతి లను వెంటనే అరెస్ట్ చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ని కలిసిన బాధితుడు,మల్లె నాగేశ్వరావు, మరియు ఎంఐ ఎం పార్టీ, జై బీమ్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీకి వినతి పతన సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రావిపాడు గ్రామానికి చెందిన,పూదోట పీటర్ సుందరావు 80, సెంట్ల భూమిని లక్ష్మయ్య భార్య, సత్యవతి దగ్గర తాకట్టు రిజిస్టర్ చేసినారు, వడ్డీ తో కలిపి నలభై మూడు లక్షలదెబ్బై వేలు అయినా సుందరావు , నాగేశ్వరావు తో విషయం చేపి, నలభై రెండు లక్షలు, లక్ష్మయ్య కు ఇచ్చి మిగతా డబ్బులు రిజిస్టర్ రోజు ఇస్తాం అని ఎగ్రిమెంట్ రాసుకొని తరువాత రిజిస్టర్ కోసం వారు వెళ్తే లక్ష్మయ్య మరియు అతని భార్య సత్యవతి రిజిస్టేషన్ కు రాకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తూ పౌరుష పదాజాలంతో మాట్లాడుతున్న లక్ష్మయ్య మరియు అతని భార్య సత్యవతి ని వెంటనే అరెస్ట్ చేసి నాగేశ్వరావు ను న్యాయం చేయాలనీ నాయకులు డిమాండ్ చేశారు గతంలో లక్ష్మయ్య అనేకమంది ని మోసం చేసాడు అని వివిధ పోలీస్ స్టేషన్ లలో ఇతని పై పిర్యాదు కూడా చేశారు అని బాధితుడు తెలిపారు, ఇతనిపై ఏసీపీ విచారణ జరిపితే ఇతని అక్రమ ఆస్తులు అక్రమ సంపాదన బయటికి వస్తుంది అని నాయకులు పోలీస్ ఉన్నత అధికారులకు విన్నవించారు .ఈ కార్యక్రమం లో ఎంఐఎం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి, జై బీమ్ భారత్ పార్టీ నరసరావుపేట ఇంచార్జి గోదా జాన్ పాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లవరపు బాబు మరియు బాధితుడు తదితరులు పాల్గొన్నారు,,

## విద్యా హక్కు చట్టం పటిష్టం గా అమలు చేయాలి: డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఈరోజు స్పందనలో డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కి వినతి పత్రం విషయం విద్య హక్కు చట్టంకు ఉన్న సెక్షన్లను తుంగలో తొక్కుతున్నారు. సెక్షన్ 13 ప్రకారం విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకునేందుకు ఇలాంటి ప్రవేశ పరీక్ష నిర్వహించకూడదు కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఆదోనిలో ప్రవేశ పరీక్ష నిర్వహించి ఆ ఎగ్జామ్ లో మార్కులు తక్కువ వచ్చాయని తల్లిదండ్రులతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది సెక్షన్.23 ప్రకారం డీఎడ్, బీఎడ్ చదివిన విద్యార్థులు తో పాటలు చెప్పించాలని, ఆవిధంగా డిగ్రీ ఇంటర్ చదివిన విద్యార్థులతో పాఠాలు చెప్పిస్తున్నరు పరిస్థితి ఆదోనిలో కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు చెప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఆదోని డివిజన్లో ఉన్నటువంటి విద్య అధికారులు తక్షణమే విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి సెక్షన్లను పాటించకుండా ఇష్టం వచ్చినట్లు నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఈరోజు సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డీ స్ ఫ్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున జిల్లా అధ్యక్షులు రాజు నాయకులు హనుమంత్ రెడ్డి శీను తదితరులు పాల్గొన్నారు ..

## ఎంబి హాస్పిటల్ చైర్మన్ కె విష్ణు ప్రసాద్ జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 5 :ఎంబి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కె విష్ణు ప్రసాద్ గారి జన్మదిన సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది వారు ఆరిలోవ హెల్త్ సిటీ లో గల చత్రపతి శివాజీ వాలంటరీ బ్లడ్ సెంటర్ సాకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు దీనికి గాను ఎంబి హాస్పిటల్ సిబ్బంది ముందుకు వచ్చి స్వచ్ఛందంగా 20 మంది రక్తదానం చేశారని నా జన్మదిన పురస్కరించుకొని ఇటువంటి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సకాలంలో రక్త అందించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించిన హాస్పిటల్స్ సిబ్బంది వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ చత్రపతి బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సాయి మాట్లాడుతూ ఎండాకాలం వచ్చిందంటే రక్త కొరత చాలా ఎక్కువగా ఉంటుంది ఇటువంటి సమయంలో పుట్టినరోజులు పురస్కరించుకొని రక్తం అందిస్తున్న ప్రతి ఒక్క రక్తదాతకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

# పర్యావరణాన్ని కాపాడేందుకు మడ చెట్ల సంరక్షణ, అభివృద్ధి, విస్తరణ మరింతగా వ్యాపింప చేయాలి: జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు



మచిలీపట్నం కలెక్టరేట్ జూన్ 5: ప్రజాపాలన :మడ అడవుల ప్రాముఖ్యత గుర్తించి సముద్ర తీర ప్రాంతంలో పర్యావరణాన్ని కాపాడేందుకు మడ చెట్ల సంరక్షణ, అభివృద్ధి, విస్తరణ ద్వారా మరింత వ్యాపింప చేయడం అందరి బాధ్యతని కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. సోమవారం ఉదయం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీశాఖ పర్యావరణహిత జీవనశైలి ( లైఫ్ ) స్థానిక గిలకలదిండిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మడ అడవుల సంరక్షణ, అభివృద్ధి కొరకు, ఇతర జీవ వైవిధ్య సంబంధిత కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ఎస్. శరవణన్, జిల్లా అటవీశాఖాధికారి కె. రాజశేఖరరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావులతో కలిసి తొలుత పర్యావరణ ప్రతిజ్ఞ ఈ కార్యక్రమానికి హాజరైన వారితో చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజబాబు మాట్లాడుతూ, ఉవ్వెత్తున ఎగసిపడే కడలి కెరటాలకు అడ్డు నిలిచే మడ అడవులు మానవ మనుగడకు దోహదపడుతున్నాయన్నారు. మడ అడవులను ఈ సృష్టి ప్రారంభంలోనే భగవంతుడు రూపొందించారని సముద్రపు ఆటుపోట్లకు బలమైన కెరటాల ఉధృతిని తగ్గించి తీరానికి రక్షణ కవచంగా ఉంచేందుకు మడ అడవులు ఎంతగానో మానవాళికి ఉపయోగపడతాయన్నారు. కృష్ణాజిల్లాలో దాదాపు 400 హెక్టార్ల విస్తీర్ణంలో మడ చెట్లు వ్యాపించాయని అన్నారు. నదీజలాలు సముద్రంలో కలిసేచోట చిత్తడి నేలల్లో మడ అడవులు పెరుగుతాయన్నారు. తీర ప్రాంతానికి సహజసిద్ధ రక్షణ గోడగా నిలిచి ఉంటాయని, మడ అడవులు అనేవి ఉష్ణ, సమశీతోష్ణ మండల తీరప్రాంతాల్లో ఉప్పు నీటిలో పెరిగే చెట్లు అని చిత్తడి నేలల్లో బలమైన పొదల సముదాయమైన ఈ మడ చెట్లు, పొదలు ఉప్పునీటి లోనూ, సము ద్రపు నీటి లోనూ, సముద్రపు నీటి కంటే ఎన్నోరెట్లు ఉప్పుగా ఉండే నీటిలో కూడా పెరుగుతాయన్నారు. ఈ మడ అడవులు ఎన్నో జీవరాశులకు జీవనాధారమన్నారు. ఇవి సముద్ర తీర ప్రాంతాలకు రక్షణ కవచంగా ఈ మడ అడవులు పటిష్టంగా నిలుస్తున్నాయన్నారు . ఈ మడ అడవులు సునామీల వంటి ఉద్ధృతమైన సముద్రపు కెరటాల నుంచి, తుఫాను నుండి ఆ ప్రాంతన్ని నేల కోతకు గురికాకుండా కాపాడతాయన్నారు. అనంతరం ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ఎన్. శరవణన్ మాట్లాడుతూ, మన పర్యావరణాన్ని వాతావరణ మార్పుల నుండి కాపాడేందుకు ప్రపంచాన్ని చైతన్యవంతం చేసేందుకు ఉద్దేశించిందే మిషన్ లైఫ్ అంటే పర్యావరణ రహిత జీవనశైలి అని అన్నారు. గత నెల రోజులుగా లైఫ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రాజమండ్రి పరిధిలో 3,700 కార్యక్రమాలు జరిపినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన పర్యావరణహిత జీవన శైలి 7 నేపధ్యములను ఆయన వివరించారు. శక్తి వనరులను పొదుపుగా వాడాలని, అదేవిధంగానీటిని పొదుపుగా ఉపయోగించాలని,ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్ వద్దు ఎలక్ట్రానిక్ వ్యర్ధములను తగ్గించండని సూచించారు. అలాగే,సుస్థిరవైన ఆహార పద్ధతులను అలవర్చుకోవాలన్నారు వ్యర్ధములను తగ్గించాలని, ఆరోగ్యకరమైన జీవన శైలులను అలవర్చుకోండని కోరారు. తర్వాత, బిగ్ స్క్రీన్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యావరణానికి సంబంధించిన ప్రసంగాన్ని సభికులకు చూపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తన స్వహస్తాలతో మడ చెట్లను నిర్దేశించబడిన స్థలంలో నాటారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం తాహిసిల్దార్ సునీల్ బాబు, ఆర్ ఐ యాకూబ్, పట్టాభి రెడ్ క్రాస్ సభ్యులు, కృష్ణా యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు, గిలకలదిండి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్జన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా రెజర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ ను తక్షణమే అరెస్టు చేయాలి: పీ డీ ఎస్ ఓ డిమాండ్




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : న్యాయం కోసం, ఆత్మ గౌరవం కోసం ఢిల్లీ లో పోరాడుతున్న మహిళా రెజ్లర్లపై అక్రమ అరెస్టులకు పూనుకున్న కేంద్ర ప్రభుత్వ నీచ వైఖరిని ఖండిస్తూ..రెజ్లర్ల పోరాటానికి సంఘీభావంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ(పీ డీ స్ ఓ) ఆదోని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదోని భీమ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు కె.తిరుమలేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిల్లో ఎన్నో బహుమతులు భారత దేశానికి అందించిన మహిళా రెజ్లర్లు తమ ఆవేదన తెలియ చెప్పడానికి నూతన పార్లమెంట్ భవనం దగ్గరికి వెళ్తుండగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసు బలగాలు వారిపై విరుచుకుపడి అక్రమంగా అరెస్టులు చేసి, నడి రోడ్డుమీద ఈడ్చుకు వెళ్లడం, కేసులు బనాయించడం, నిరసన ప్రదేశాన్ని నాశనం చేయడం అన్యాయమని, ఇది పూర్తిగా అప్రజాస్వామిక నిరంకుశ చర్య అని తెలుపుతూ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు మరియు బిజెపి సీనియర్ ఎం.పి అయిన బ్రిజ్ భూషణ్ ను తక్షణమే పదవి నుండి తొలగించాలని, విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని, పోరాడుతున్న రెజ్లర్లకు సంఘీభావంగా నిలబడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.పిడిఎస్ఓ జిల్లా కో-కన్వీనర్ తేజ మాట్లాడుతూ దేశం నడిబొడ్డున ఢిల్లీలో ఐదు నెలలుగా వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్ వంటి రెజ్లర్లు న్యాయం కోసం పోరాడుతున్నా అక్కడే ఉన్న ప్రధానమంత్రి గానీ కేంద్ర మంత్రులు గానీ కనీసం స్పందించకపోగా , రెజ్లర్లను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధానికి గురి చేయడం అన్యాయం అని , నేరస్తుడైన బ్రిజ్ భూషణ్ కళ్ళముందే ఉన్న కనీసం అతనిని విచారించకుండా బాధితులైన మహిళా రెజ్లర్లను జైల్లో పెట్టడాన్ని దేశం అంతా ముక్తకంఠంతో ప్రశ్నించాలని , న్యాయంగా పోరాడుతున్న రెజ్లర్లకు ప్రజలంతా సంఘీభావాన్ని తెలియజేయాలని కోరారు.లి ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు రామంజి, రాజ్ కుమార్ , ఆనంద్ , మహేష్ విష్ణు నాయక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వెంపాడ శ్రీనివాసరెడ్డి కి డాక్టరేట్




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 5 :ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవలో విశిష్ట సేవలందించిన వ్యక్తులకు అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా తగరపువలస వాసి, సామాజిక సేవ కోసం పరితపించే నిత్య సేవకులు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డికి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. వైస్ చాన్సెలర్ ఎ.కె.సిన్హా చేతుల మీదుగా సేవా విభాగంలో వెంపాడ శ్రీనివాసరెడ్డి ని గౌరవ డాక్టరేట్ అవార్డ్ తో సత్కరించారు. అవార్డు గ్రహీత వెంపాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని తగరపువలస గ్రామంలో మొదలైన తన సామాజిక సేవా కార్యక్రమాలు ఇప్పుడు దేశ రాజధాని స్థాయిలో గుర్తింపు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ తో తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. ఈ అవార్డు తన కుటుంబ సభ్యులకు, అలాగే సేవా కార్యక్రమాలలో తనతో పాటు ప్రత్యక్షంగా పాల్గొన్నవారికి మరియు పరోక్షంగా తన సేవలకు తోడ్పాటు ఇస్తున్న వారందరికీ అంకితం అని ఆయన చెప్పారు. భవిష్యత్తులో తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : జగ్గంపేట జూన్ 5: జగ్గంపేట తహశీల్దార్ కార్యాలయంలో వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జుత్తుక నాగేశ్వరరావు అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిగింది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జగ్గంపేట తహశీల్దార్ బూసి శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ మనకి అవసరమైన అన్ని వనరులను ఈ ప్రకృతి ఉచితంగా అందరికీ ప్రసాదించింది కానీ మనిషి దురాశకు ఈ వనరులు సరిపోవడం లేదు మనం చూడగలిగే అనుభూతి చెందే వినగలిగే స్పర్శించే మనం తినే మరియు ఇంట్రాక్ట్ అయి మన చుట్టూ ఉండే జీవరాసుల తో ఉండే ప్రకృతే పర్యావరణం మన చుట్టూ ఉండే గాలి నీరు చెట్లు జంతువులు పక్షులు సూక్ష్మజీవులు నేల అన్ని పర్యావరణం సంబంధమే ఈ ప్రపంచంలో దేనిని సృష్టించలేము అలాగని నాశనం చేయలేము కానీ ఒక రూపము నుండి మరొక రూపంలోకి మార్చగలము కాలుష్యం అనేది కూడా రూపం మార్చబడినది మనకు ఉపయోగపడేది వనరులు మనకు పనికిరానిది కాలుష్యం మనకు ఉపయోగపడే వనరులను అంటే పెట్రోలియం బొగ్గు లాంటి వాటిని విపరీతంగా వాడేయడం వలన మనకు పనికిరాని కాలుష్య పదార్థాలు ఎక్కువైపోయి జీవితం దుర్భరంగా తయారవుతున్నది పారిశ్రామిక వ్యర్థాలను నదులలో వదిలేయడం వలన 70 కోట్ల మంది ప్రజలుకు స్వచ్ఛమైన నీరు అందుబాటులో లేదు కలుషితమైన నీరు త్రాగి ప్రతి సంవత్సరం 60 నుండి 70 లక్షల మంది ప్రజలు చనిపోతున్నారు జంతువులు మన దగ్గరకు రాకపోయినా వాటి దగ్గరకు మనమే వెళ్లి వాటిని హరింప చేస్తున్నాము 37% ఉండవలసిన అడవి ప్రాంతాన్ని వాష్ రూమ్ లో వాడే పేపర్ల కోసం 20 శాతానికి తగ్గించేసాము చిన్న జంతువులను జీవరాశులను పెద్దవి ఆహారంగా తింటుంటే పెద్దవాటిని ఎవరు తినకపోయినా అవి మరణించిన తర్వాత సూక్ష్మజీవులు తింటుంటవి అలా ఇవన్నీ పర్యావరణాన్ని కాపాడుతూ ఉంటాయి చెట్లు నరకడం వలన కార్బన్డయాక్సైడ్ మన చుట్టూనే ఉంటుంది పర్యావరణాన్ని కాపాడాలి అంటే ప్రతి ఒక్కరూ ఆక్సిజన్ ఇచ్చేటువంటి మొక్కలు నాటి ప్లాస్టిక్ వాడకం మానాలి పేపర్ వాడకం వాడాలని అన్నారు జగ్గంపేట ఉపసర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ కాలుష్యం నివారించి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉన్నది అందరూ మొక్కలు నాటాలి ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలి అందరు ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉన్నది అన్నారు అనంతరం తాహశీల్దార్ కార్యాలయం వద్ద మొక్కని నాటినారు ఈ కార్యక్రమంలో గుర్రంపాలెం సర్పంచ్ రాఘవ వీఆర్వోలు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇంకా పరిష్కారం కానీ అంబేద్కర్ భవన స్థల వివాదం



యెమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :ఎమ్మిగనూరు పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన కొరకు 1. 60 ఎకరముల ఉంది. ఆదివారం కొంతమంది అంబేద్కర్ భవన్ స్థలంలో జెసిబి తో స్థలాన్ని ఆక్రమించుకోవాలని పనులుచేయిస్తూన్నారని జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు పెద్ద ముష్టి అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్భవన స్థలాన్ని పరిశీలించారు. స్థానిక టౌన్ ఎస్ఐ కి వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి జడ రవి మాదిగ, కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ప్రశాంత్ కుమార్ మాదిగ లు మాట్లాడుతూ అంబేద్కర్ భవననిర్మాణ స్థలాన్ని ఆక్రమణదారులు జెసిబి తో కొంత స్థలాన్ని తవ్వుకొనిచుట్టూ కంచవేసి కబ్జా చేయాలని చూస్తున్నారు. ఈ భవన స్థలంవివాదం స్థానిక ఎమ్మార్వో సర్వేర్ ని పంపించి అంబేద్కర్ భవన స్థలమునకు హద్దులు ఏర్పాటు చేసేంతవరకు అంబేద్కర్ భవన స్థల వివాదం పరిష్కారం కాదన్నారు తక్షణమే పోలీసు వారి సహకారంతో అంబేద్కర్ భవన స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు , ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం అధ్యక్షుడు శవాల బుజ్జిబాబు , ఉపాధ్యక్షుడు కనకవీడు ఎర్రన్న నందవరం మండల నాయకులు సత్య , శాంతి రాజు ,భాస్కర్, గొనెగండ్ల మండల నాయకులు పుట్టపాశం సోమన్న, ఎమ్మిగనూరు మండల నాయకులు ఆదాము,దావీదు, పెద్ద కడుగూరు నాయకులు పాల్గొన్నారు

## శ్రీచక్ర సిమెంట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**ఫ్యాక్టరీ ఆవరణలో మొక్కలు నాటిన జిఎం పి. సైదిరెడ్డి**

కారంపూడి..జూన్05...ప్రజాపాలన... ప్రతినిధి...:ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు స్థానిక శ్రీచక్ర సిమెంట్స్ ఫ్యాక్టరీ ఆవరణలో సోమవారం శ్రీచక్ర సంస్థ జిఎం పి. సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మనందరి పై ఉందని ప్రతిఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని మొక్కలు పెంచటం వలన ప్రజలకు మంచి ఆక్సిజన్ లభించి ఆరోగ్యంగా ఉంటారని ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలని అయన అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించటానికి రోజువారి జీవితంలో సాధ్యమయ్యే అన్ని మార్పులు చేస్తామని అందరు కలిసి ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం పి.బాలమురళీ కృష్ణ, శ్రీచక్ర సిమెంట్స్ అడ్వైజర్ వి. రాజేంద్రప్రసాద్, డి.జి.ఎం వర్క్స్ వి. వి రవికుమార్, శ్రీచక్ర సిమెంట్స్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బి. సత్యలింగమూర్తి, వివిధ విభాగల ఆధిపతులు ఉద్యోగులు మరియు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులను ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జూన్ 5 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలో గత 40 ఏళ్లుగా కాలనీల వాసులు ఎదుర్కొంటున్న హై వోల్టేజ్ విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరించేం దుకు ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మో హన్రావు చొరవతో మోక్షం కలిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ33 కేవీ విద్యుత్ లైన్ల సిట్టింగ్ పనులకు ఎంతో సహకరించిన విద్యుత్ శాఖ ఉన్న తాధికారులకు ధన్యవాదాలు తెలిపారుఇళ్లపై నుంచి 33 కేవీ విద్యుత్ లైన్ లు ప్రవహించడం వల్ల గతంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన దాఖలాలు ఉ న్నాయన్నారుఆయా ప్ర దేశాల్లో కాలనీవాసులు డా బాలు ఎక్కాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఎక్కా ల్సిన పరిస్థితి ఉ ందన్నారుగత ప్రభుత్వాలు చేయ లేే ని పనులను.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మా హయాంలో పూర్తి చేయడం సంతృప్తినిస్తుంద న్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సు నీత శ్రీనివాసరావు, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపీటీసీ నన్నపనేని నరసింహారావు, వేమా రోజా రమణి, కొండలరావు, వై.వి. కృష్ణారావు తది తరులు పాల్గొన్నారు.

## వై.ఎన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



నరసాపురం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక వై.ఎన్ కళాశాల, యూత్ హాస్టల్స్ అసోసియేషన్ – ఇండియా భీమవరం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వై.ఎన్ కళాశాలలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి. అప్పారావు మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ నేతృత్వంలో 1973 నుండి ఏటా జూన్ 5 తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించబడుతుందని ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యము – పరిష్కార మార్గాలు అనే అంశంపై నిర్వహిస్తుందని ఏటా19 నుండి 23 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సరస్సులు, నదులు, సముద్రాలలో చేరుతున్నాయని తెలిపారు. 5 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన చిన్న ప్లాస్టిక్ కణాలు ఆహారం, నీరు, గాలిలోకి చేరి భూగ్రహం మీద ఉన్న ప్రతి వ్యక్తి, జంతువులపై తమ ప్రభావాన్ని చూపుతున్నాయని సంవత్సరానికి 50 వేల కంటే ఎక్కువ ప్లాస్టిక్ కణాలను వినియోగిస్తారని అంచనా వేసారని తద్వారా ప్రజలలో అనేక రోగాలు, కాన్సర్ కణాలు ప్రబలుతున్నాయని కావునా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమై మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. యూత్ హాస్టల్స్ అసోసియేషన్ – ఇండియా, భీమవరం బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వలవల రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సమాజ నిర్మాతలని వారంతా ప్రతీ ఒక్కరిలో ఈఅంశంపై అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం పర్యావరణ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ కనకారావు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆఫీసర్ యాకోబ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సనార ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



నరసాపురం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సనార ఫౌండేషన్ ఆధ్వర్యంలో సనార ఫౌండేషన్ చైర్మన్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక శాఖ గ్రంథాలయంలో మొక్కలను నాటారు. అనంతరం ప్రజలకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణం అంటే పరిసరాల వాతావరణమని పరిసరాలు కలుషితం కాకుండా కాపాడుకోవడమే పర్యావరణ సంరక్షణ అని తెలిపారు. భూమాతను జాగ్రత్తగా కాపాడుకోవాలని రసాయనిక ఎరువులు వాడటం వలన భూమి సారం కోల్పోతుందని భూమిని ఆరోగ్యంగా ఉంచితే మనం ఆరోగ్యంగా ఉంటామని వివరించారు. జల కాలుష్యం వలన కలరా, మలేరియా, ఫ్లోరోసిస్, టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయని పరిశ్రమల వలన విడుదలయ్యే రసాయనిక పదార్థాలు సాగు, త్రాగు నీటిని కాలుష్యం చేస్తున్నాయని అన్నారు. గాలి వలనే మనం జీవిస్తున్నామని కానీ పరిశ్రమల వలన వచ్చే విషపూరిత గాలిని పీల్చడం వలన ఊపిరితిత్తులు, జీర్ణకోశం, గుండె, కళ్ళు అనారోగ్యానికి గురై జీవితం రోగాల మయంగా మారుతోందని1970 లో అమెరికాలో పర్యావరణ పరిరక్షణ ఉద్యమం మొదలైందని పర్యావరణ వ్యవస్థలోని సమతుల్యాన్ని కాపాడుకోవడానికి అందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. లైబ్రేరియన్ కెజెఎస్ఎల్ కుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత, రిటైర్డ్ ప్రిన్సిపల్ చేగొండి సత్యనారాయణ మూర్తి, శాస్త్రవేత్త సుబ్బారావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ చినమిల్లి శ్రీనివాసరావు, చిత్రకారుడు తోట శ్రీనివాస్, భట్టిప్రోలు సత్యనారాయణ, సూర్యంబాబు, సుదీర్ మోహన్ ప్రిన్స్, ప్రవీణ్, జీవన్ కుమార్, భూషణ్, ఎన్ విక్టర్ రాజు, గూగుల్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 20 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులు అండ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: వాట్సప్ వేదికగా గత మూడు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో స్కూల్లో తను1998%--%2003లో చదువుకునే రోజులు చేసే అల్లరి స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు వారితో కలిసి ఆడిన ఆటలు చిన్న చిన్న గ్యాంగ్లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 20 ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఒకరోజు ముందుగానే గ్రామాలకు చేరుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ లాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్ మారిశెట్టి భద్రం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : పేదలఆకలి తీర్చుడానికి మన ప్రియతమ నాయకులు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి ఉంగరాల రాము ఆర్థిక సహాయంతో భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి మారిశెట్టి భద్రం హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, ఎండి కాజా, పీల మహేష్, నేదురి గణేష్, మారిశెట్టి రాధా, కొండ్రోతు శ్రీను, కోడూరి రమేష్, కృష్ణమోహన్, కేసు బోయిన చిన్ని, వానశెట్టి శ్రీను, వాకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషికి అరుదైన పురస్కారం..

**మానికొండ నాగభాస్కరరావుకు ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డు-2023**



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : మే 28న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జాతీయ స్థాయిలో 10 రాష్ట్రాల నుండి 101 మంది ప్రముఖులకు ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఫోనెక్స్ గ్రీన్ వ్యాలీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మానికొండ నాగ భాస్కరరావుకు ప్రముఖ సినీ నటుడు మాగంటి మురళీమోహన్ చేతుల మీదుగా ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డును అందుకున్నారు. అనంతరం సోమవారం నాడు మహాత్మా గాంధీ రోడ్డులోని సిద్ధార్థ మహిళా కళాశాల సమీపంలోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను ఉన్నత విద్యను అభ్యసించనప్పటికీ స్వయంకృషితో నేడు 100మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నానని, సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను, క్రీడా స్ఫూర్తితో ఎంతోమంది క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ పురస్కారం లభించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చిన్నతనం నుండి నటుడిగా ఎన్టీఆర్‌ను ఎంతగానో అభిమానించేవాడినని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వాసి అయిన తాను ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డును అందుకోవడం మధురజ్ఞాపకంగా నిలిచిపోతుందని తెలిపారు. న్యాయనిర్ణేత బద్ధంగా స్క్రీనింగ్ కమిటీ నియయనిబంధనలకు లోబడి తనను ఎంపిక చేసిన ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎఫ్.టి.పి.సి)కి కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన జ్ఞాపికను, గోల్డ్‌మెడల్‌ను పాత్రికేయుల సమావేశంలో ప్రదర్శించారు. భవిష్యత్తులో తన వ్యక్తిగతంగా, సంస్థ పరంగా సేవా కార్యక్రమాల దృక్పథంతో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పర్యావరణ దినోత్సవ వేడుకల్లో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్



కారంపూడి..జూన్05...ప్రజాపాలన... ప్రతినిధి: పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మనందరి పై ఎంతైనా ఉందని కారంపూడి తహసీల్దార్ జి. శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యావరణ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి సభఅధ్యక్షునిగా అటవీశాఖ బీట్ అధికారి షేక్. అమీర్ జానీ భాషా వ్యవహారించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మానవ ఆరోగ్యానికి పర్యావరణం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతిఒక్కరూ తమతమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని అయన కోరారు. మొక్కలు పెంచటం వలన అవి మంచి ఆక్సిజన్ ను ఇచ్చి మంచి ఆరోగ్యానికి దోహదపడతాయని అయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పర్యావరణహిత జీవనశైలి గురించి వివరించి ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కీర్తిసుధాస్రవంతి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మేళ్లవాగు లక్ష్మణ్ నాయక్, సర్వేయర్ ఖాన్, విఆర్ఓ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళ కు ఆర్థిక సహాయం



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 5:కష్టాలలో ఉన్నవారిని ఆదుకునేందుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎప్పుడు ముందంజనం లోగౌరవాధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం పెరాలి పంచాయితీ మల్లెలవారిపాలెంకు చెందిన గొరుముచ్చు విజయశాంతి రోడ్డుప్రమాదానికి గురైన మహిళకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొంత నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న పేదవారిని ఆదుకోవడానికి స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్గనైజేషన్ ఎందరో పేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. సభ్యుల సహాయ సహకారాలతో పేదవారిని ఆదుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆర్థిక ఇబ్బందులతో సమస్యలు ఎదుర్కొంటున్న పేదవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. సమాజంలో ఎంతోమంది ప్రజలు డబ్బును వృధాగా ఖర్చు పెడుతున్నారని ఖర్చు పెట్టే వాటిలో కొంత నగదు పేదవారికి పంచితే వచ్చే సంతోషమే వేరుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షుడు జంగం దాసు, కార్యదర్శి బత్తుల సురేష్,ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, కత్తి రాజు,కోటికలపూడి జయరాం,కందుల శ్రీకాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో వైయస్ జగన్ చెరగని ముద్ర: ఎమ్మె ల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 5 ప్రజా పలన ప్రతినిధి మండలప రిధిలోని జయంతి" గ్రామంలో "గడపగడపకు- మన ప్రభుత్వంకార్యక్రమంలో భాగంగాశాసనసభ్యులు డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివ రిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వం గ్రా ఫిక్స్ లో చూపిస్తే.నేటి ప్రభుత్వం అభివృద్ధిని చేసి చూ పించిందని చెప్పారురాష్ట్రానికి 14 ఏళ్ళ ముఖ్యమం త్రిగా పని చేసిన వ్యక్తి సంక్షేమ పథకాలు ఇస్తే రాష్ట్రం దివాలా తీస్తుందని విమర్శించారని, మరలా నేడు దొంగ హామీలతో ప్రజల ముందుకు రావడానికి కుట్ర లు పన్నుతున్నారని ఎద్దేవా చేశారు.ప్రతి ఎన్నికలకు పొత్తుల కోసం వెంపర్లాడి జతకట్టి పోటీకి వస్తారని గుర్తు చేశారు. కానీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి 201 4 లోనూ సింగిల్ గా పోటీ చేసారని, 2019 లోనూ సింగిల్ గా పోటీ చేసి 151 సీట్లతో చరిత్ర సృష్టించా రని, రాబోయే 2024 ఎన్నికల్లో కూడా వైయస్ జగన్ సింగిల్ గా పోటీ చేసి ఘన విజయాన్ని సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటే రు లక్ష్మీ ముత్తారెడ్డి, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కా ర్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, గ్రామ సర్పంచ్ మా రపాక మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి పట్టణంలోని కాకతీయ కళ్యాణమండపంలో యలనైడి శ్రీనివాస్ గారి కుమారుల నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ తో పాటు సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు , విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య గారు, సత్తెనపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ యలేనైడీ రామస్వామి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి వందన ముప్పాళ్ళ మండల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు ,కట్టా రమేష్ రాజుపాలెం మాజీ ఎంపీపీ నర్రా బాబురావు కోమటినేని శ్రీనివాస్ ,గన్నమునేని శ్రీనివాస్ , షేక్ అనిఫ్ ,పాటి శివా షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు

## నాదెండ్లను కలిసిన సత్తెనపల్లి జనసేన నాయకులు




సతైనపల్లి ప్రజాపాలన :సత్తెనపల్లి నియోజకవర్గం నుండి మంగళగిరిలోని జనసేనపార్టీ ప్రధాన కార్యాలయానికి వెళ్ళి పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని కలవడం జరిగింది. ఇటీవల సత్తెనపల్లి పట్టణంలో జరిగిన భూ కుంభకోణం గురించిన సమాచారాన్ని వారికందించి, చర్చించడం జరిగింది. సదరు కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన స్థానిక జనసేన బృందాన్ని వారు అభినందించడం జరిగింది.అదేవిధంగా "ధూళిపాళ్ళ పోలేరమ్మ గుడి నుండి భృగుబండ జగన్నాధస్వామి గుడివరకు పాదయాత్ర" చేయాలన్న పార్టీ నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు సంకల్పంలో భాగంగా ఈ నెల 7వ తేదీన నిర్వహించ తలపెట్టిన పాదయాత్రకి మనోహర్ ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొర్రా వెంకట అప్పారావుతో పాటు జనసేనపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి అంపిరాయని కళ్యాణ రాజేశ్వరి, కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ కుమార్, మండల అధ్యక్షులు తోట నర్సయ్య, శిరిగిరి పవన్ కుమార్, తాడువాయి లక్ష్మి, నాదెండ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూరే శశి కుమార్, మరియు గర్రె కళ్యాణ్ సంతోష్ కుమార్ జ్ఞాపకార్థం రవ్వ కేసరి, పులిహోర, పెరుగన్నం పంపిణీ



కారంపూడి...జూన్05...ప్రజాపాలన... ప్రతినిధి.. పట్టణము లో నీ గాంధీ బొమ్మ సెంటర్లో ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద కీర్తిశేషులు గర్రె. కళ్యాణ్ సంతోష్ కుమార్, సూరే. శశి కుమార్6 వ వర్ధంతి సందర్భంగా 400 మందికి రవ్వ కేసరి, పులిహోర, పెరుగన్నం. సేవా కార్యక్రమానికి సూరే వెంకటేశ్వర్లు మరియు గరే రామారావు కుటుంబ సభ్యులు పంపిణీ కార్యక్రమానికి సహకరించారు ఈ సేవా కార్యక్రమంలో గుంటూరు ఉమ్మడి జిల్లా వాసవి సేవాదళ్ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి. రామారావు, మాడిశెట్టి నరసింహారావు, భవిరిశెట్టి గురవయ్య, జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు సముద్రాల సాయి, జిల్లా సేవాదళ్ జాయింట్ సెక్రెటరీ ఊటుకూరి రాము, హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆతుకూరి గోపి, యువజన సంఘం నాయకులు కొమ్మూరు కిషోర్ యూత్ కమిటీ సభ్యులు చిన్ని శివ సాయి, కరాలపాటి బిక్షాలు, సముద్రాల అరవింద్, జొన్నలగడ్డ సాయి, కొమ్మూరి కిషోర్, సూరే బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్మీ విజయ్ ఆర్థిక సాయం



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూలై 5: ఆపద ఏదైనా అండగా ఉండి ఆర్థిక సాయం అందించడవే లక్ష్యంగా యువ పారిశ్రామికవేత్త ఆర్మీ విజయ్ అడుగులు వేస్తున్నారు. కర్లపాలెం మండలంలోని పేరలి గ్రామానికి చెందిన కాగిత సుబ్బారావు ( చిన్నోడు) సరైన గృహం లేక పూరి గుడిసెలోనే నివాసం ఉండటం వల్ల గత కొన్ని రోజులుగా వీస్తున్న వాడగాలులకు తట్టుకోలేక సోమవారం మృతి చెందారు. విషయాన్ని ఆర్మీ విజయ్ తన టీం ద్వారా తెలుసుకొని సుబ్బారావు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు తన వంతుగా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట కాగిత వీరన్న, మల్లెల కరుణాకర్, కుమార్, కాగిత మణి, దేవరంపాటి రాజా, కాగిత లాభాను గ్రామస్తులు, సంఘ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.లి

## అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌కి 168 అర్జీలు



అమలాపురం జూన్ 05 ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం స్థానిక అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ లోని స్పందన హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, హెచ్ ఎం జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబులు అర్జీదారుల నుండి 168 అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా క్రియాత్మకంగా స్పందించి సత్వరమే తగు పరిష్కార మార్గాలు సంతృప్తికర స్థాయిలో రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమం ద్వారా అర్జీల పరిష్కార సరళిని మెరుగు పరచాలని సూచించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ప్రతి జిల్లా స్థాయి అధికారి తమ లాగిన్ కు వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక పోకస్ పెట్టాలన్నారు. అర్జీదారుని సంతృప్తి ధ్యేయంగా అర్జీలు పరిష్కరించాలన్నారు. ఒకసారి సమర్పించిన అర్జీ మరలా పునరా వృతం కాకుండా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి ప్రత్యామ్నా యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం కూడా పటిష్టంగా నిర్వహించడం జరుగుతో%శీ%దన్నారు. ముమ్మిడివరం మండలం పాశర్లలపూడి కి చెందిన కే సత్యనారాయణ అదేవిధంగా పి.గన్నవరం మండలం ము%శీ%గంట గ్రామానికి చెందిన పి ఏడుకొండలు దివ్యాంగులకు ట్రై సైకిల్ బహుక రించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి డి ఆర్ డి ఏ , పి డి వి శివశంకర్ ప్రసాద్ డ్వామా పిడి ఎస్ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్ సిహెచ్ బాబురావు జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని జీవి సత్యవాణి మార్కెటింగ్ శాఖ ఏడి కే విశాలాక్షి జలవరంల శాఖ ఈ ఈ డివి రాంగోపాల్, డి ఐ పి ఆర్ ఓ కే లక్ష్మీనారాయణ, ట్రాన్స్కో ఈ ఈ రవికుమార్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పోస్టర్ను ఆవిష్కరించిన పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా ప్రజల్లో అవగహన పోస్టర్స్ ఆవిష్కరణ చేసిన పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా ప్రజల్లో అవగహన లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్ మెంట్ పోస్టర్స్ ఆవిష్కరణ పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారి చేతులు మీదుగా ఆవిష్కరణ జరిగింది అని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, పర్యావరణం పరిరక్షణ అంటే ప్రతి ఒక్కరూ క్లాత్ బాగ్స్ వాడాలి, సింగల్ యూస్ ప్లాస్టిక్ అనేది వాడరాదు అని, ప్రతి ఒక్కవాహనదారుడు రెడ్ సిగ్నల్ పడినప్పుడు ఇంజన్ ఆఫ్ చేయాలి అని, దగ్గర దగ్గర ప్రాంతాలకి వెళ్ళాలి అంటే సైకిల్ వాడాలి అని, ప్రతి ఒక్క గృహ వినియోగదారుడు యల్. ఈ. డి బల్బులు వాడాలి, పరిశ్రమలు సోలార్ విద్యుత్ కూడా ఏర్పాటు చేసుకోవాలి అని, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వాడటం ద్వారానే వెహికల్ పొల్యూషన్ తగ్గించ వచ్చు అని, ఎ. సి వాడకం కూడా సరిపోయే టెంపరేచర్ లోనే ఉంచాలి అని పేర్కొన్నారు. అనంతరం యన్. జి. ఓ తయారు చేసిన గుడ్డ సంచులు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమం లో డి. ఆర్. ఓ వినాయకమ్ జిల్లా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కాలనీలో ఉన్న కౌలు రైతులకు అవగాహన సభలను ఏర్పాటు చేయాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): ఎస్ సి, ఎస్ టి కాలనీల్లో కౌలు రైతులకు గ్రామ సభలు ఏర్పాటు చేయాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు, పల్నాడు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కి వినతిపత్రాన్ని సమర్పించాను. చిన్నప్ప మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా ఎస్ సి, ఎస్ టి లు కౌలు రైతులుగా ఉన్నారని అదేవిధంగా సత్తెనపల్లి మండలంలోని నందిగామలో 150 మంది,భట్లూరులో 200 మంది, కట్టమూరులో 150 మంది, గోరంట్లలో 50 మంది, దూళిపాళ్లలో 150 మంది ఎస్ సి ఎస్ టి కౌలు రైతులు ఉన్నారని, సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, అచ్చం పేట మండలాల్లో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని మీరు గ్రామ సభలు మండల, గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు, ఎన్ జి ఓ లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో గ్రామ సభలు ఏర్పాటు చేసి భూయజమానులు మరియు కౌలు రైతులకు అవగాహన కల్పించి( సి సి ఆర్ సి) కార్డులు ఇప్పించి సన్న చిన్న ,ఎస్ సి, ఎస్ టి కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే రైతు భరోసా, ఇన్ పుట్ సబ్సిడీ, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, బ్యాంక్ రుణాలు, పచ్చి రొట్టె అనగా పిల్లిపిసర, జీలుగ, జనము 50% సబ్సిడీపై ఎస్ సి, ఎస్ టి రైతులకు అందే విదంగా చూడాలని ఈకార్యక్రమంలో డిబిఆర్సీ సంస్థ ప్రతినిధులుగా మేము కూడా భాగస్వాములు అవుతామని చిన్నప్ప జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కి వివరించారు. శ్యామ్ ప్రసాద్ స్పందించి వెంటనే అగ్రికల్చర్ జిల్లా అధికారి మురళి కి కౌలు రైతులకు గ్రామ సభల ఏర్పాటు గురించి ఫైల్ పెట్టి షెడ్యూల్ తయారు చేసి వెంటనే గ్రామ సభలు జరిపించాలని ఆదేశాలు జారీచేశారు. ఈకార్యక్రమంలో గుండాల మాణిక్యరావు, విప్పర్ల మోహన్, దావల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఆరోగ్యకరమైన పర్యావరణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: జేఎన్టీయూ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూన్ 5 (ప్రజా పాలన ప్రతినిధి. )ఆరోగ్యకరమైన పర్యావరణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జెఎన్టియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ %జష్ట%.శ్రీనివాసరావు అన్నారు.సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2023 దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కళాశాల %చీూ% యూనిట్ వారి అద్వర్యంలో స్టాఫ్ స్టుడెంట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు .అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తన చుట్టూ ఉన్న ప్రకృతికి హాని కల్పించడం ద్వారా అడవుల శాతం తగ్గడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి ప్రజలు, ఎన్నో ఇబ్బదులకు గురువుతారన్నారు. అడవులు శాతం తక్కువగా ఉండటం వల్ల సైంటిఫిక్ రీజన్స్ కూడా ఉన్నాయని మన పర్యావరణాన్ని ప్రకృతి సమతుల్యాలను పరిరక్షించేందుకు కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి ఒక్కరు కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. విద్యార్థులు వారి ఇంటి ముందు కనీసం రెండు మొక్కలు నాటాలి.మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ తీసుకొని వారి గ్రామాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు మరియు వాటిని బతికించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం ద్వారా పర్యావరణంపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలి అని సూచించారు. పర్యావరణం దెబ్బ తిన్నట్లయితే భవిష్యత్తులో మంచినీళ్లు కూడా దొరకడానికి ఇబ్బంది అవుతుందని. వర్షాలు పడక జలాలు భూముల్లో కి వెళ్ళాక భూగర్భజలాలు అడుగంటి పోతాయని వర్షాకాలంలో కూడా వాతావరణ సమతుల్యత దెబ్బతిని ప్రస్తుతం వేసవి కాలం ఉష్ణోగ్రతలు ఎలావుందో మనఅందరికి తెలుస్తు ఉందని పచ్చదనం లేని కారణంగా వర్షాలు పడడం లేదని ఆయన అన్నారు.

## సమావేశాన్ని అడ్డుకున్న వారిపై సస్పెన్షన్ వేటు



అమలాపురం జూన్ 05 ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా సమావేశము అమలాపురంలోని అశోక్ నగర్ నందు ప్రెస్ క్లబ్ లో 4.06.2023 న 3 గంటలకు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో బాగంగా గత ఆరు నెలల కాలం నుండి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలను ధిక్కరిస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కొందరు ఈ సమావేశాన్ని అడ్డుకొని, దుర్భాషలాడి సమావేశం జరగకుండా చేసారు. అలా చేసినందుకుగాను వారిపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు సత్యా చింతా తెలిపారు. సస్పెన్షన్ కు గురైన వారి పేర్లు జిత్తుక సత్యనారాయణ, వడ్డీ వీరస్వామి, జంగా కృష్ణమూర్తి, కోణాల ప్రకాష్,గుత్తాల సూరిబాబు, కావూరి క్రాంతి కిరణ్, గిడ్ల సురేష్ వీరిని సస్పెండ్ చేయడమైనది. బహుజన సమాజ్ పార్టీతో వీరికి ఏ విధమైన సంబంధం లేదని తెలిపారు.అనంతరం ఈ సమావేశాన్ని కోలా త్రిమూర్తులు ఇంటి వద్ద ఏర్పాటు చేసి వివిధ నియోజకవర్గాల నుండి హాజరైన నాయకులకు, కార్యకర్తలకు త్వరితగతిన నియోజకవర్గాల కమిటీలు, మండల కమిటీలు,సెక్టార్ కమిటీలు,బూత్ కమిటీలు పూర్తిచేయాలని జిల్లా అధ్యక్షులు సత్యా. చింతా తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ కాంగ్రేగుల నరసింహం,జిల్లాఉపాధ్యక్షులు వాకపల్లి భీమారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ వెంకటేశ్వరరావు,జిల్లా కోశాధికారి సాకా రాజారావు, కోలా త్రిమూర్తులు,బుడితి దయ మహేష్,పెండెం శ్రీను, బడుగు భీమేశ్వరరావు, పందిరి శ్రీనివాస్, జె.ఎస్.డి రాజు,కుసుమే శ్రీనివాస్, కమిడి శ్రీను,జనిపెల్లి మహేంద్ర,తమ్ముడిబాలాజీ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి
### ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కే రాజారావు



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 5: ఎస్సీ ఎస్టీ కుటుంబాల్లోని పిల్లలు విద్యని పరమావధిగా భావించి ఉన్నత స్థానాల్లో ఉండేలాగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని బాపట్ల జిల్లా ఎస్ సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గుదే రాజారావు తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాపట్ల జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన బాపట్ల పట్నంలోని రాజీవ్ గాంధీ కాలనీలో వేస్ట్ పికర్స్ కుటుంబాల బాల,బాలికల విద్య కొరకు విద్యాచైతన్య ప్రచార ఉద్యమ కార్యక్రమం నిర్వహించి, ప్రచార ఉద్యమంలో భాగంగా సోమవారం ఆ కాలనీ నందు బాపట్ల జిల్లా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ధారా బాబురావు చేతుల మీదుగా అవుట్ డోర్ లెర్నింగ్ సెంటర్ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కుటుంబాల్లోని పిల్లలు విద్య పరంగా ఎదగాలని మరియు డ్రాప్ అవుట్ కాకుండా పిల్లలను గుర్తించి వారు విద్యకు దూరం కాకుండా ప్రత్యేకంగా లెర్నింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు డి బి ఆర్ సి సంస్థను అభినందించినారు. బాపట్ల జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజు మాట్లాడుతూ డిబిఆర్సి లాంటి స్వచ్ఛంద సేవ సంస్థలు అణగారిన పిల్లల విద్య అభివృద్ధికి ఎంతగానో పాటుపడుతుందని అన్నారు. డి బి ఆర్సి రీజనల్ కో–ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దళిత బహుజన కుటుంబాలలోని పిల్లల విద్య తోడ్పాటు కొరకు ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ఈ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాపట్ల సిటీ కో ఆర్డినేటర్ కే సరోజినీ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు చదువుకు దూరం అవుతుండగా వాడు సంక్షేమానికి ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తున్న వాటి నీ వినియోగించుకోకుండా చాలామంది చదువు దూరం అవుతున్నారని ఆమె తెలియజేశారు.ఇలాంటి అవుట్ డోర్ లెర్నింగ్ సెంటర్ ద్వారా విద్యా అభివృద్ధిని పెంపొందించుకోవచ్చని ఆమె అన్నారు. అద్దంకి ఏరియా డి బి ఆర్సి ఏరియా కో–ఆర్డినేటర్ పులిపాటి వీరయ్య మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో చేర్పించే లాగున తల్లిదండ్రులు స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. తదుపరి విద్యార్థి విద్యార్థులకు ఆట వస్తువులు పలకలు, బ్లాక్ బోర్డు, పంపిణీ చేయడం జరిగినది.

## భక్తులకు మెరుగైన సేవలు అందించాలి



భీమవరం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :దేవాదాయ శాఖ అ ధి, కా ం ్ ం ల ం దేవాలయాల్లో భక్తులకు మెరుగైన సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచించారు. పశ్చిమగోదావరి జిల్లాకు దేవాదాయ శాఖ జిల్లా అధికారిగా నియమితులైన ఇ.వి సుబ్బారావు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ దేవాలయాల్లో భక్తులకు ఆధ్యాత్మికత వాతావరణాన్ని పెంపొందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇనస్పెక్టర్ వర్దినీడి సత్యనారాయణ, ఈవో తోట శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



# '96' డైరెక్టర్ తో స్టార్ హీరో!

కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లతో దూసుకుపోతున్నాడు. ఇటీవలే రిలీజ్ అయిన 'పొన్నియన్ సెల్వన్' రెండవ భాగంతోనూ భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. మణిరత్నంతో చేసిన గత ప్రయత్నాలు నిరాశపరిచినప్పటికీ 'పొన్నియన్ సెల్వన్' సక్సెస్ అన్నింటిని తుడిచిపెట్టేసింది. ఇక కార్తీ కమిట్ మెంట్ల విషయంలో ఎలా ఉంటాడో? చెప్పాల్సిన పనిలేదు. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే రెండు..మూడు సినిమాలు లైన్ లో పెట్టేస్తాడు. సెట్స్ లో ఉన్న సినిమా రిలీజ్ కాగానే కొత్త ప్రాజెక్ట్ ని వెంటనే పట్టాలెక్కించడం అతడి స్టైల్.ప్రస్తుతం 'జపాన్' షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఇది డిఫరెంట్ జానర్ సినిమా. టైటిల్ తోనే క్యూరియా సిటీ రెట్టింపు అవుతుంది. జపాన్ ఎలా ఉ ండబోతుంది అన్న ఆసక్తి అభిమానుల్లో అంతకంతకు పెరిగిపోతుంది. ప్రస్తుతం చెన్నైలో తుది దశ చిత్రీకరణలో ఉంది. అన్ని పనులు పూర్తిచేసి దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది ప్లాన్. ఈ నేపథ్యంలో కొత్త ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నెల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. '96' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి అంగీకరించినట్లు సమాచారం. ఇది కార్తీకి 27వ సినిమా. ఇదీ ప్రేమ్ కుమార్ మార్క్ లవ్ స్టోరీ అట. ఇన్నో వేటివ్ గా ఉంటుందని తెలుస్తుంది. ఇందులో అరవింద్ స్వామి ప్రతి నాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఫ్యామిలీ అంశాలకు పెద్ద పీట వేస్తున్నారుట. ఓ వైపు లవ్ స్టోరీ చెబుతూనే ఫ్యామిలీ చుట్టూ కథ నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. జపాన్ తర్వాత కార్తీ పాల్గొన బోయే షూటింగ్ ఇదే నని తెలుస్తోంది. ఇక ఈ సినిమాని సూర్య నిర్మించడం విశేషం. ఆయన సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తుంది. బడ్జెట్ పరంగానూ కాస్త హైగానే



ఉంటుందట కథ. షూటింగ్ ఎక్కువ భాగం విదేశాల్లో ఉంటుందిట. స్టోరీ డిమాండ్ మేరకు ప్రధాన భాగమంతా అక్కడే ఉంటుందని తెలుస్తుంది. సాధారణంగా తమిళ కథల షూటింగ్ అంతా స్థానికంగానే జరుగుతుంది. పాటలు... కీలక సన్నివేశాలకు మాత్రమే విదేశాలకు వెళ్తుంటారు. అయితే ఇప్పుడా ట్రెండ్ అక్కడా మారుతుంది.

# మరోసారి మాధవన్ తో నటించనున్న బాలీవుడ్ బ్యూటీ!



బాలీవుడ్ నటి కంగనా రనౌత్ మరొకసారి మాధవన్ తో స్క్రీన్ ను షేర్ చేసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తను వెడ్స్ మను చిత్రం తో సూపర్ సక్సెస్ గా ఈ జంట నిలిచింది. అయితే దాని సీక్వెల్ కోసం మరోసారి వీరిద్దరూ కలిసి నటించనున్నట్లు తెలుస్తోంది. తాజా సంచలనం ప్రకారం, ఈ ప్రాజెక్ట్ కి ప్రఖ్యాత ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అయిన ట్రైడెంట్ ఆర్ట్స్ నిర్మాణం వహించనుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం, కంగనా తన రాబోయే తమిళ చిత్రం చంద్రముఖి 2 షూటింగ్‌లో బిజిగా ఉంది. ఆమె మరో చిత్రం ఎమర్జెన్సీ చిత్రీకరణను పూర్తి చేసి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. మరోవైపు, మాధవన్ తన స్పోర్ట్స్ డ్రామా టెస్ట్ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు.

# విశాల్ తో ప్రభాస్ డైరెక్టర్ ?



ప్రభాస్ తో రాధే శ్యామ్ తీసిన డైరెక్టర్ రాధాకృష్ణ కుమార్ తమిళ యాక్షన్ హీరో విశాల్ తో ఓ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా విశాల్ కి రాధాకృష్ణ కుమార్ ఓ కథ చెప్పాడని, విశాల్ కూడా ఆ కథకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చాడని రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఈ రూమర్స్ లో వాస్తవం ఎంత ఉందనేది ఇంకా క్లారిటీ లేదు. కాకపోతే, నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, విశాల్ హీరోగా ఒక సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నారట. డైరెక్టర్ రాధాకృష్ణ కుమార్ ను – విశాల్ ను కలిపింది యూవీ క్రియేషన్స్ అని టాక్ నడుస్తోంది. మరి విశాల్ ఇమేజ్ కోసం రాధాకృష్ణ కుమార్ ఎలాంటి కథ రాశాడో చూడాలి. నిజానికి రాధాకృష్ణ కుమార్, శివ కార్తీకేయన్ తో సినిమా చేయబోతున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే, తాజాగా విశాల్ పేరు వినిపిస్తోంది. విశాల్ అయితేనే తాను రాసుకున్న కథకు పూర్తి న్యాయం జరుగుతుందని రాధాకృష్ణ కుమార్ ఫీల్ అయ్యాడు. విశాల్ తన కొత్త ప్రాజెక్టు పూర్తి కాగానే ఈ సినిమా స్టార్ట్ చేస్తాడట.

# గ్లోబల్ బ్యూటీతో ఎన్టీఆర్ రొమాన్స్

కొంత కాలంగా హిట్లు మీద హిట్లు కొడుతూ జెట్ స్పీడుతో దూసుకుపోతోన్నాడు టాలీవుడ్ బడా హీరో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్. ఈ జోష్లోనే ఇప్పుడు అతడు స్టార్ డైరెక్టర్ కొరటాల శివ డైరెక్షన్లో 'దేవర' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇలా దీన్ని ఈ సెప్టెంబర్ నాటికి పూర్తి చేసేలా ప్లాన్ చేసుకున్నారు.'దేవర' మూవీతో పాటే జూనియర్ ఎన్టీఆర్ తన 31వ సినిమాను కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తున్నట్లు అనౌన్స్ చేశాడు. క్రేజీ కాంబోలో రాబోతున్న ఈ చిత్రాన్ని హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కించబోతున్నారు. ఈ మూవీకి సంబంధించిన రెగ్యూలర్ షూటింగ్



ఈ ఏడాదిలోనే ప్రారంభం అవుతుందని అనుకున్నా.. ఇది వచ్చే ఏడాది మొదలవుతుందట. ఫుల్ లెంగ్త్ యాక్షన్ ఎంటర్టైనర్గా రాబోతున్న ఈ చిత్రంలో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్కు జోడీగా నటించే హీరోయిన్ ఎవరు అన్న దానిపై చాలా కాలంగా ఎన్నో రకాల ప్రచారాలు జరుగుతోన్నాయి. ఈ క్రమంలోనే శ్రద్ధా కపూర్ ఆలియా భట్ మృణాల్ ఠాకూర్ శ్రీనిధి శెట్టి దీపిక పదుకొనె వంటి ఎంతో మంది హీరోయిన్ల పేర్లు కూడా తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో రాబోతున్న సినిమాలో హీరోయిన్ గురించి తాజాగా మరో న్యూస్ బయటకు వచ్చింది. దీని ప్రకారం.. ఇందులో గ్లోబల్ స్టార్గా పేరొందిన ప్రియాంక చోప్రా హీరోయిన్గా నటిస్తుందట. ఇప్పటికే ఆమెకు ప్రశాంత్ నీల్ స్టోరీని కూడా వినిపించాడని బీ టౌన్లో ప్రచారం జరుగుతోంది. ఇందులో ఎంత నిజముందో తెలియదు కానీ.. ఈ కాంబో సెట్ అయితే మాత్రం సెన్సేషన్ అవుతుందని చెప్పొచ్చు. ఇదిలా ఉండగా.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ తెరకెక్కించే ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నందమూరి తారక రామారావు ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించబోతున్నారు. దీనికి రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తారని తెలిసింది. ఇందులో ఓ బాలీవుడ్ స్టార్ హీరో కూడా భాగం అయ్యే ఛాన్స్ ఉందని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది.

# డిజిటల్ ప్రీమియర్ కి సిద్ధమైన "మెన్ టూ"




కొన్ని వారాల క్రితం తెలుగులో వచ్చిన మెన్ టూ సినిమా థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను అలరించలేకపోయింది. ఈ చిత్రంలో నరేష్ అగస్త్య, కౌశిక్ ఘంటసాల, మౌర్య సిద్ధవరం ప్రధాన పాత్రలు పోషించారు. తాజా అప్డేట్ ఏమిటంటే, సినిమా ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకి రానుంది. డిజిటల్ ప్రీమియర్ తేదీని ఓటిటి ప్లాట్ ఫారం లాక్ చేసింది. జూన్ 9, 2023న ఆహా ప్లాట్‌ఫారమ్‌లో ప్రీమియర్ చేయబడుతుంది. ఆహా అధికారికంగా సోషల్ మీడియాలో ప్రకటించింది. శ్రీకాంత్ జి రెడ్డి దర్శకత్వంలో బ్రహ్మాజీ కీలక పాత్ర పోషించగా, హర్ష చెముడు, సుదర్శన్, రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. మౌర్య సిద్ధవరం, తన ప్రొడక్షన్ బ్యానర్ లాంతర్ క్రియేటివ్ వర్క్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. దీనికి సంగీతం ఎలిషా ప్రవీణ్ మరియు నేపథ్య సంగీతం ఓషో వెంకట్ అందించారు.

# విజయ్ - సమంత.. మరో స్టార్ హీరోయిన్?

వరుస ఫ్లాపులతో సతమతం అవుతున్న టాలీవుడ్ క్రేజీ హీరో విజయ్ దేవరకొండ.. ఈ సారి ఎలాగైనా బిగ్ సక్సెస్ను సొంతం చేసుకోవాలన్న పట్టుదలతో ఉ న్నాడు. ఇందులో భాగంగానే ప్రస్తుతం అతడు 'ఖుషి' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఫ్యామిలీ అండ్ లవ్ స్టోరీల డైరెక్టర్గా పేరొందిన శివ నిర్వాణ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో సమంత రూత్ ప్రభు హీరోయిన్గా నటిస్తోంది. ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్టైనర్గా రాబోతున్న 'ఖుషి' మూవీకి సంబంధించిన షూటింగ్ ఎప్పుడో ప్రారంభం అయింది. కానీ మధ్యలో సమంతకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో పాటు కొన్ని అనివార్య కారణాల వల్ల చిత్రీకరణ సజావుగా సాగలేదు. అయితే





ఇప్పుడు మాత్రం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇలా మరికొద్ది రోజుల్లోనే దీన్ని పూర్తి చేసేలా ప్లాన్లు చేస్తున్నారు. క్రేజీ కాంబినేషన్లో రూపొందుతోన్న 'ఖుషి' మూవీలో పలు ఇండస్ట్రీలకు చెందిన ఎంతో మంది నటీనటులు భాగం అయ్యారని ప్రచారం జరుగుతోంది. అంతేకాదు ఈ చిత్రం సమంత రూత్ ప్రభు తల్లిగా సీనియర్ హీరోయిన్ టబు నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు ఇందులో మరో స్టార్ హీరోయిన్ కూడా కీలక పాత్రను చేస్తుందని తాజాగా ఓ న్యూస్ లీకైంది. ఫిలిం నగర్ ఏరియాలో వైరల్ అవుతోన్న సమాచారం ప్రకారం.. 'ఖుషి' మూవీలో టాలీవుడ్ లోని మరో స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందట. ఆమె విజయ్ దేవరకొండకు గర్ల్ఫ్రెండ్ గా ఓ గెస్ట్ రోల్ చేస్తున్నట్లు తెలిసింది. ఫ్లాష్ బ్యాక్లో వచ్చే ఈ పాత్ర ఎంతో ఎఫెక్టివ్గా.. సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని అంటున్నారు. అందుకే ఈ రోల్ను ఎవరు చేస్తారు అన్నది సీక్రెట్గా ఉ ంచారని సమాచారం. 'ఖుషి' మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్పై నవీన్ యేర్నేని రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఇందులో జయరాం సచిన్ ఖేడేకర్ మురళీ శర్మ లక్ష్మీ అలీ రోహిణి వెన్నెల కిషోర్ రాహుల్ రామకృష్ణ శ్రీకాంత్ అయ్యంగార్ శరణ్య తదితరులు నటిస్తున్నారు. ఈ మూవీని సెప్టెంబర్ 1న విడుదల చేయబోతున్నారు. ఇటీవలే విడుదలైన ఈ మూవీలోని పాటు హిట్ అయింది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com